ప్రజాజ్యోతి
నల్లగొండ-సూర్యాపేట
యాదాద్రి భువనగిరి
శనివారం | 1 | జూన్ | 2024
పేజీలు: 10

### జిల్లాలో నెల రోజులపాటు
# 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు
**జిల్లా యస్.పి. చందనా దీప్తి**



నల్లగొండ మే 31(ప్రజాజ్యోతి): జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని జూన్ 1 నుండి 30 వరకు నెల రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్-1861 అమలులో ఉంటుందని జిల్లా యస్.పి చందన దీప్తి ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేనిది జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని, శాంతి భద్రతలకు భంగం కలిగే విధంగా, ప్రజా ధనానికి నష్టం కల్గించే, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదన్నారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఇట్టి విషయంలో పోలీసు వారికి సహకరించవలసిందిగా సూచించారు. అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.



## యాదాద్రి పవర్ ప్లాంట్‌లో చోరీకి పాల్పడుతున్న
# ముఠా అరెస్ట్

**నిందితుల నుండి 1.49 కోట్ల సొత్తు స్వాధీనం**
**ఏడాదిన్నరగా కొనసాగుతున్న అక్రమ దందాలో 11 మంది నిందితుల అరెస్టు**
**కీలక నిందితుల కోసం వేట**
**లోతుగా దర్యాప్తు**
**వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ చందనా దీప్తి**

నల్లగొండ, మే 31,( ప్రజా జ్యోతి ): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నల్గొండ జిల్లా మిర్యాల గూడ నియోజకవర్గం వీర్లపాలెం వద్ద నిర్మిస్తున్న యాదాద్రి ధర్మల్ పవర్ ప్రాజెక్ట్ లో ఏడాదిన్నరగా జరుగుతున్న విలువైన అల్యూమినియం షీట్లు, స్క్రాప్ అక్రమ దోపిడీ వ్యూహారానికి ఎట్టకేలకు పోలీసులు చెక్ పెట్టారు. దోపిడీ ముఠాలోని 11 మంది నిందితులను అరెస్టు చేశారు. వారి వద్ద కోటి 49 లక్షలవిలువైన సొత్తును స్వాధీనం చేసుకున్నారు. ముఠాలో కీలక సూత్రధారులు, దొంగిలించిన సొత్తు ను కొనుగోలు చేసిన వ్యక్తులను, దోపిడీ వ్యవహారం లో ప్లాంట్ అధికారుల పాత్రపై విచారణ ప్రారంభిం చారు. శుక్రవారం నాడు జిల్లా కేంద్ర కార్యాలయం లో ఎస్పీ చందనా దీప్తి వివరాలు వెల్లడించారు. సుమారు 55 వేల కోట్లతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న యాదాద్రి ధర్మల్ పవర్ ప్రాజెక్ట్ లో కోట్ల రూపాయల విలువైన పరికరాలు దిగుమతి అవుతూ ఉంటాయి. వై టి పి ఎస్ నిర్మాణ పరిసరాలలో సామాగ్రిని భారీ ఎత్తున నిలువ చేయడంతో ఇంటిదొంగల కనుసన్నలల్లో వాటిని మాయం చేసేందుకు కొందరు ముఠాగా ఏర్పడ్డారు. ఏడాదిన్నరగా కొనసాగుతున్న ఈ దోపిడీ వ్యవహారం పై సామాన్లు మాయమవుతుండటంతో నిర్మాణ సంస్థ బీహెచ్ఈఎల్, ఇతర సంస్థలువాడపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాయి. ఈ విషయంలో మూడు కేసులు నమోదు చేసుకున్నపోలీసులు దర్యాప్తు చేపట్టారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో సీఐ వీరబాబు, వాడపల్లి ఎస్సై ఇరుగు రవి, వేములపల్లి ..మిగతా 2లో

## అధికారులు సమన్వయంతో పనిచేసే సమస్యలు పరిష్కరించాలి
**- సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ నూకల సరళ హనుమంత్ రెడ్డి**

మిర్యాలగూడ, మే 31, (ప్రజాజ్యోతి): మండలంలో సమస్యలు పరిష్కరించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని మిర్యాలగూడ మండల పరిషత్ అధ్యక్షురాలు నూకల సరళ హనుమంతరెడ్డి కోరారు. శుక్రవారం మిర్యాలగూడ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపిపి అధ్యక్షత వహించి మాట్లాడుతూ తాగునీటి సమస్య లేకుండా చేయాలన్నారు. బాల్యవివాహాలు అరికట్టేందుకు ప్రజాప్రతినిధులు సహకరించాలని ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ ..మిగతా 2లో




## విత్తన, ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**ఎవరైనా నకిలీ విత్తనాలమ్మితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక**
**జిల్లాలో విత్తనాలకు ఎలాంటి కొరతలేదు**
**నకిలీ విత్తనాలను అరికట్టేందుకు రెవెన్యూ, పోలీస్ ,వ్యవసాయ శాఖల అధికారులతో సంయుక్త బృందాల ఏర్పాటు**
**జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన**



నల్లగొండ మే 31(ప్రజాజ్యోతి): నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఏర్పాటుచేసిన 941 అవుట్లెట్స్ కేంద్రాల ద్వారా రైతులు విత్తనాలను కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన కోరారు. శుక్రవారం ఆమె నల్గొండ పట్టణంలోని మిర్యాలగూడ రోడ్ లో ఉన్న తెలంగాణ ట్రేడర్స్ ఫర్టిలైజర్ దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి అ దుకాణంలో అందుబాటులో ఉన్న వివిధ రకాల విత్తనాలు, అలాగే ఫర్టిలైజర్ నిల్వలు రిజిస్టర్లు, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో విత్తనాలకు ఎలాంటి కొరతలేదని, అన్ని రకాల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, సుమారుగా లక్షకు పైగా క్వింటాళ్ల పత్తి విత్తనం జిల్లాలో అందుబాటులో ఉందని, జిల్లా వ్యాప్తంగా 941 ఆథరైజ్డ్ అవుట్లెట్లు ఉన్నాయని ,వీటి ద్వారా ప్యాకేజీ విత్తనాలను కొనాలని,రైతులు ప్యాక్ చేసిన విత్తనాలు మాత్రమే కొనాలని ,లూజ్ విత్తనాలు, సీల్ తీసిన విత్తనాలు కొనవద్దని ఇలాంటి వాటివల్ల దిగుబడి తక్కువగా రావడం, విత్తనం మొలకెత్తుకఫోవడం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని చెప్పారు. అలాగే విత్తనాలు కొనే ముందు రైతులు హెూలోగ్రామ్ చూసి కొనాలని తెలిపారు. అన్ని రైతు వేదికల ద్వారా రైతులందరికీ వారి వారి వ్యవసాయ భూములకు అనుకూలంగా ఉండే పంటలు వేసుకోవడం, ఎలాంటి విత్తనాలు కొనాలో గత 15 రోజుల ..మిగతా 2లో



# విత్తన, ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

మొదటి పేజీ తరువాయి...

నుండి వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కల్పిస్తున్నారని, వ్యవసాయ అధికారుల సూచనలు, సలహాల మేరకు రైతులు పంటలను సాగు చేస్తే బాగుంటుందని అన్నారు. విత్తనాలు, ఇతర సమస్యలకు సంబంధించి జిల్లాలో హెల్ప్ లైన్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, 728800023 నెంబర్ కి ఫోన్ చేసి వారి సందేహాలను వ్యవసాయ అధికారుల ద్వారా నివృత్తి చేసుకోవడమే కాకుండా, వారి పొలాలకు తగ్గ పంటలను సాగు చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. నకిలి విత్తనాలు అరికట్టడంలో భాగంగా జిల్లాలో పోలీస్, రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులతో సంయుక్త బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని ,ఈ స్పెషల్ టీములు ఎక్కడైనా విత్తనాలను పక్కదారి పట్టించడం, లేదా కొరత సృష్టించడానికి ప్రయత్నం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాయని ,ఎక్కడైనా విత్తనాలకు కొరత ఉన్నట్టు తమ దృష్టికి తీసుకొస్తే తక్షణమే రాష్ట్ర స్థాయి అధికారులతో మాట్లాడి తగు విత్తనాలను ఏర్పాటు చేయిస్తామని అని పేర్కొన్నారు. వరి, పత్తి, పచ్చి రొట్టె ఎరువులు అందుబాటులో ఉన్నాయని, ముఖ్యంగా గ్రీన్ మెన్యూర్ కు సంబంధించి అనుకున్న దానికన్నా 1500 బ్యాగులు అధికంగా ఉన్నాయని, అందువల్ల రైతుల ఎవరు ఆందోళన చెందవద్దని, అపోహాలు పెట్టుకోవద్దని ఆమె పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టీ .పూర్ణచంద్ర, వ్యవసాయ శాఖ జెడి శ్రవణ్ తదితరులు ఉన్నారు.

# అధికారులు సమన్వయంతో పనిచేసే సమస్యలు పరిష్కరించాలి

మొదటి పేజీ తరువాయి...

ఆర్.మమత కోరారు. టీక్యతండా,దీరావత్ తండాలలో బాల్య వివాహాలు ఆపామని తెలిపారు.అమ్మ ఆదర్శ పాఠశాలల కార్యక్రమం కింద 77 జిల్ల పరిషత్ ఉన్నత పాఠశాలలు, మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలు, ప్రాథమిక పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన పనులు పాఠశాలల ప్రారంభం నాటికి పూర్తి చేస్తామని ఎంఈఓ ఏం.బాలజీనాయక్ అన్నారు. పచ్చి రొట్ట ఎరువులను తయారు చేసేందుకు జిలుగ, జనుము, పిల్లిపెసర విత్తనాలు సబ్సిడీపై అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి గుర్రం సరిత తెలిపారు. ఎన్ఆర్ఇజిఎస్ కింద రూ. 1.6కోట్లతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ఎమ్మెల్యే బిఎల్ఆర్ మంజూరు చేశారని పిఆర్ ఎఇ ఆదినారాయణ తెలిపారు.అన్ని శాఖలను సమక్షించారు. కార్యకము ములో, ఎంపీటీసీలు కె.ఇజ్రాయిల్, ఎ.రజిత,ఎల్. అరుణ, వి.రత్న కుమారి, ఇ.సుజాత, కె.వెంకటరమణ,ఎ.వెంకటమ్మ,వి.పద్మ, ఎన్.దర్మ, టీ.సైదులు, కొ ఆప్షన్ సభ్యులు బాషామియా, ఎంపీడీఓ యం.శేషగిరి శర్మ, కార్యాలయ పర్యవేక్షకులు పి.కరుణాకర్ రావు, ఎంపిఓ టీ.వీరారెడ్డి, సీనియర్ అసిస్టెంట్ సహెచ్.భరద్వాజ్, జూనియర్ అసిస్టెంట్ పి.పోషయ్య, టైపిస్ట్ ఎండీ.ఫెరోజ్, మండల అన్నీ శాఖల అదికారులు, గ్రామపంచాయితీ ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.



# యాదాద్రి పవర్ ప్లాంట్‌లో చోరీకి పాల్పడుతున్న ముఠా అరెస్ట్



మొదటి పేజీ తరువాయి...

ఎస్సై డి విజయ్ కుమార్, మాడుగులపల్లి ఎస్సై శోభన్ బాబు, సిసిఎస్ హెడ్ కానిస్టేబుల్ విష్ణువులతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి కేసు విచారణ జరిపారు. మిర్యాలగూడ పట్టణం ఎన్ఎస్పి క్యాంప్ కు చెందిన సోదరులు షేక్ మహమ్మద్,షేక్ మునీర్, మిర్యాలగూడ పట్టణం తాళ్లగడ్డ కు చెందిన డీసీఎం డ్రైవర్ షేక్ రజాక్, దామరచర్ల మండలం ఇరికి గూడెంకు చెందిన కంబాల అశోక్, అదే మండలం లోని వాడపల్లికి చెందిన మహమ్మద్ అఫ్రోజ్,మిర్యాల గూడ పట్టణం శాంతినగర్ కు చెందిన డీసీఎం డ్రైవర్ మహమ్మద్ జానీ, దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామానికి చెందిన కార్ డ్రైవర్ మంద శ్రీను, మిర్యాలగూడ పట్టణం గాంధీనగర్ కు చెందిన మంద మహేష్, వై టిపిఎస్‌లో సెక్యూరిటీ గార్డ్‌గా పనిచేస్తున్న దామరచర్ల మండలం వీర్లపాలెం కి చెందిన మంద నాగేంద్రబాబులు ముఠాగా ఏర్పడి విలువైన అల్యూమి నియం షీట్లను స్క్రాప్‌ను, పక్కదారి పట్టించేందుకు పక్కా పథకం వేసి వై టి పి ఎస్ లో సెక్యూరిటీ గార్డులుగా పనిచేస్తున్న రవి, రాంబాబు, యాకూబ్, హైడ్రా,క్రేన్ ఆపరేటర్లుగా పనిచేస్తున్న ఉత్తరప్రదేశ్ రాష్ట్రం, మావు జిల్లా, మౌనత్ బంజన్ మండలం, నిజాముద్దీన్ పురాకు చెందిన అమిత్ కుమార్ భరద్వాజ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని బలియా జిల్లా, సత్వర బ్లాక్,కొరావులి గ్రామానికి చెందిన రవీంద్ర ప్రసాద్‌ల సహకారంతో గత ఏడాదిన్నరగా ఇదే చగా అక్రమ దందాను కొనసాగిస్తున్నారని తెలిపారు. తమ ముఠాల సభ్యులైన సెక్యూరిటీ గార్డులు విధుల్లో ఉన్న సమయంలో వైటిపిఎస్ ఆవరణలోకి నేరుగా డీసీఎం వాహనాన్ని పంపిణీ ఆపరేటర్ల సహకారంతో పరికరాలను దొంగిలించి హైదరాబాదులోని ముషీరాబాద్ కు చెందిన షర్ఫోద్దిన్ కు విక్రయించి లక్షలు దండుకునేవారని తెలిపారు. వచ్చిన సొత్తును వాటాలు పంచుకొని యదేచ్ఛగా ఈ దందాను కొనసాగించారని తెలిపారు. కాగా ఈ కేసుతో సంబంధం ఉన్న ప్రాజెక్టు అధికారులు, గోడౌన్ ఇన్చార్జిలు పాత్రపై, ఈ ముఠాలో మరికొం దరు భాగస్వామ్యంపై లోతుగా విచారించనున్నట్లు జిల్లా ఎస్పీ చందనా దీప్తి తెలిపారు. నిందితులను కోర్టులో హాజరు పరిచి జ్యూడిషల్ కసిడికి తరలించినట్లు తెలిపారు. అనంతరం కోర్టు అనుమతితో నిందితుల ను అదుపులోకి తీసుకొని వివరాల పై విచారణ కొనసాగిస్తామని తెలిపారు. ఈ కేసును చాకచక్యంగా ఛేదించిన మిర్యాలగూడ డిఎస్పి కె రాజశేఖర్ రాజు, మిర్యాలగూడ రూరల్ సిఐవీరబాబు, ఎస్సైలు ఇరుగు రవికుమార్, డి విజయ్ కుమార్, శోభన్ బాబు, సిసిఎస్ హెడ్ కానిస్టేబుల్ విష్ణు లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. కాగా గత సంవత్సరం న్నర కాలంగా ఈ దోపిడీ కొనసాగుతుంటే నిఘవర్గా లు, అప్పటి పోలీసులు కనిపెట్టలేకపోవడం గమనా ర్హం. ఈ దోపిడీలో ప్లాంటు అధికారులు కొందరు పూర్తి సహకారంతో పక్క ప్రణాళికతోనే కొనసాగిం చినట్లు, అప్పటి పోలీసు అధికారులు కూడా మామూ ళ్ల మత్తులో పూర్తిగా సహకరించినట్లు ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఆటో డ్రైవర్లుగా ఉన్న ఈ ముఠా లోనికి సభ్యులు కొందరు అనతి కాలంలోనే కార్లు, డీసీఎంలు, బట్టల దుకాణాలు ఏర్పాటు చేసిన ప్పటికీ పోలీసు అధికారులు, నిఘవర్గాలు ఎందుకు కనిపెట్టలేకపోయా యి అనే విషయంపై పెద్ద ఎత్తున అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అప్పటి రాజకీయ నాయకుల ఒత్తిడి, మామూళ్ల మత్తులో మునిగి పోవడం వలన ఈ అక్రమ దందా ఏదేచ్ఛగా కొనసాగినట్లు పెద్ద ఎత్తున ఆరోపణలువ్యక్తమవుతున్నా యి. జిల్లా ఉన్నతాధికారుల విచారణలో వారి వారి పాత్ర తేటతెల్లమయ్యే అవకాశం ఉంది.



# కూతురు బర్త్ డే సందర్భంగా రక్తదానం

కోదాడ టౌన్ మే 31 ( ప్రజా జ్యోతి): సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో ఎవన్ బ్లడ్ డొనేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ నజీర్ తమ కుమార్తె షేక్ నజీమా పుట్టిన రోజు వేడుకలు సందర్భంగా కోదాడ తిరుమల బ్లడ్ బ్యాంక్ నందు రక్త దానం చేశారు .ఈ సందర్భంగా నజీర్ మాట్లాడుతూ తల్లిదండ్రుల దీవెనలతో వారి అండదండలతో ఎదుగుతున్న యువతను ఉద్దేశించి మాట్లాడుతూ యువత పుట్టినరోజు వేడుకలు తమ తమ తల్లితండ్రుల సన్నిధిలో జరుపుకోవాలని కుటుంబీకులతో బంధువులతో ఎంతో ఆనందంగా జరపుకోవలసిన పుట్టిన రోజు వేడుకలు నేటి కాలంలో యువత రోడ్లపై ,పార్కులలో క్లబ్బులలో, రెస్టారెంట్లలో వైన్స్ లల్లో ఇలా బహిరంగ ప్రదేశాల్లో జరుపుకోవడం న్యూసెన్స్ గా మరటమే కాకుండ యువత ప్రాణాలు కూడా పోయినా సంఘటనలను కూడా ఎన్నో చూశామన్నారు దయచేసి అలాంటి ప్రమాదకరం మైనట్టి పుట్టిన రోజు వేడుకలు జరుపుకోకూడదని అన్నారు .కాబట్టి యువత తల్లిదండ్రుల బాధలను అర్దం చేసుకోవాలని వారి



ఆనందాన్ని పంచుకోవాలని జన్మదిన వేడుకను పురస్కరించుకొని చేతనైతే ఏదైనా మంచి కార్యక్రమం సహాయం చేయాలని వారు అన్నారు . తన కూతురు పుట్టినరోజు సందర్భంగా రక్తదానం చేయడం మరియు అన్నదానాలు ఇలాంటి కార్యక్రమాలు చేయడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందని అన్నారు.

# రైతులకు నాణ్యమైన విత్తనాలు అమ్మాలి

**విత్తన దుకాణాల తనిఖీ చేసిన అధికారులు**
**రెవెన్యూ డివిజనల్ అధికారి సూర్యనారాయణ**



కోదాడ టౌన్ మే 31 ( ప్రజా జ్యోతి): రైతులకు నాణ్యమైన విత్తనాలు అమ్మాలి అని రెవెన్యూ డివిజనల్ అధికారి సూర్యనారాయణ అన్నారు. శుక్రవారం



పట్టణంలోని విత్తన విక్రయ దుకాణాలను టౌన్ సీఐ రాము, తహసీల్దార్ సాయిగౌడ్, వ్యవసాయ అధికారి పాలెం రజనీ లతో కలసి తనిఖీ చేసి మాట్లాడారు .రైతులకు నాణ్యమైన విత్తనాలు అమ్మాలని, బిల్ రశీదు ఇవ్వాలని, రైతులకు సరిపడ విత్తనాలను అందుబాటులో ఉంచాలని విత్తన డీలర్లులకు ఆర్డీవో ఆదేశించారు. నకిలీ విత్తనాలు అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని టౌన్ సీఐ రాము విత్తన డీలర్లులను హెచ్చరించారు. ఈ సందర్భంగా విత్తన విక్రయ దుకాణాలు అయినా లక్ష్మి శ్రీనివాస, సింధూర, భవాని, చంద్రారెడ్డి తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, విత్తన డీలర్లు, అధికారుల పాల్గొన్నారు.



# విత్తన దుకాణాల ఆకస్మిక తనిఖీ

**విత్తనాలు,ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు తప్పవు.**
**వ్యవసాయ,అనుబంధ శాఖల అధికారులు పర్యవేక్షణ చేయాలి.**
**అదనపు కలెక్టర్ సి.హెచ్.ప్రియాంక.**

సూర్యాపేట కలెక్టరేట్,మే 31(ప్రజాజ్యోతి):మండలంలో ఎరువులు,విత్తనాల కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు తప్పవని అదనపు కలెక్టర్ సి.హెచ్.ప్రియాంక సూచించారు.శుక్రవారం మోతె మండలం రాఘవాపురం వద్ద గల శ్రీరామ ఫెర్టిలైజర్ దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దుకాణాల్లో నాణ్యమైన ఎరువులు,విత్తనాలు విక్రయాలు జరగాలని నకిలీ లు అమ్మితే చర్యలు తప్పవని హెచ్చరించారు.రైతులు కొనుగోలు చేసిన ఎరువులు,విత్తనాలకు రసీదులు తప్పక ఇవ్వాలని అలాగే సూచిక బోర్డ్ లో నిల్వల వివరాలు ఉంచాలని తెలిపారు.రైతులు ఎరువులు,విత్తనాల కొనుగోళ్లలో ఎక్కడ కూడా ఇబ్బందులు కలగకుండా చూడాలని వ్యవసాయ,అనుబంధ శాఖల అధికారులను ఆదేశించారు.ఇప్పటికే నకిలీ ఎరువులు,విత్తనాలపై గట్టి నిఘా ఉంచామని దళారుల వద్ద రైతులు మోసపోకుండా వ్యవసాయ అధికారులు నిరంతరం అందుబాటులో ఉండాలని సూచించారు.తదుపరి తుమ్మల పల్లి,మోతె మండల కేంద్రంలో గల పాఠశాలలో అమ్మ ఆదర్శ పనులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో డి.ఈ.ఓ అశోక్,ఎంపీఓ హరిసింగ్,మోతె సబ్ ఇన్స్పెక్టర్ యాదవేంద్ర రెడ్డి,ఏ.ఓ అరుణ,ఆర్.ఐ అజయ్ తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ చట్టం పరిరక్షణకై జూన్ 10న జరిగే సదస్సు జయప్రదం చేయాలి

**పరిరక్షణ సదస్సు కరపత్రం ఆవిష్కరిస్తున్న కొండమడుగు నరసింహా**

ఆలేరు, మే 31, (ప్రజాజ్యోతి): జూన్10 హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలు, ఇప్పుడు అంశంపై నిర్వహిస్తున్న రాష్ట్ర సదస్సుకు ఉపాధి హామీ కార్మికులు, సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నరసింహ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆలేరు మండలం గొల్లగూడెం గ్రామంలోని ఉపాధి హామీ కూలీలతో కలిసి ఆయన సదస్సు కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోతలను రద్దు చేసి రోజుకు 6 గంటల పని, 600 రూ వేతనం ఇవ్వాలని, సంవత్సరానికి 200 రోజుల పని కల్పించాలని, మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి చట్టపరి రక్షణ కోసం, సమస్యల పరిష్కారం కోసం, మున్సిపల్ పట్టణాలలో ఉపాధి హామీ ని అమలు చేయాలని కోరుతూ ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా గ్రామీణ అభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ మాత్యులు సీతక్క, అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి వెంకట్, రాజ్యసభ సభ్యుల శివ దాసన్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నాగయ్య, వెంకట్ రాములు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జూకంటి పౌలు, మండల అధ్యక్షుడు బొమ్మ కంటి లక్ష్మీనారాయణ, కార్మికులు గ్యార దానమ్మ, రాజేశ్వరి, శారద, అండాలు,ఎస్తేర, ఎర్ర భాగ్యమ్మ, సుగుణమ్మ, నరసమ్మ, శోభ తదితరులు ఉన్నారు.

# రక్త దానం.. ప్రాణ దానం

**నేడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు,**
**రక్త దాన శిబిరంలో పాల్గొని విజయవంతం చేయండి : వరకాంతం జంగా రెడ్డి**



చౌటుప్పల్ మే 31( ప్రజా జ్యోతి): రక్త దానం ప్రాణ దానమని, ఆపదలో ఉన్న వారికి ప్రతి ఒక్కరు రక్తం దానం చేసి ఆదుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని కాంగ్రెస్ పార్టీ నాయకులు వరకాంతం జంగారెడ్డి అన్నారు.శుక్రవారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేడు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదినం ను పురుష్కరించుకొని, మునుగోడు, చౌటుప్పల్ క్యాంపు కార్యాలయాలలో నిర్వహించే రక్తదాన శిబిరంలో కార్యకర్తలు ప్రతి ఒక్కరు పాల్గొలన్నారు.

మూడు నెలలకోసారి రక్తదానం చేయడం వల్ల సదరు వ్యక్తి ఆరోగ్యంగా ఉండడంతోపాటు ప్రమాదకర పరిస్థితుల్లో మరొకరికి ప్రాణదానం చేసిన వారవుతామని పేర్కొన్నారు.స్వచ్ఛందంగా కార్యకర్తలు, నాయకులు రక్త దానం చేసి మరొకరికి ప్రాణదాతలు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాణ్యతతో కూడిన సామాగ్రిని ఉపయోగించాలి

తుర్కపల్లి మండలం, మే 31(ప్రజా జ్యోతి) : అమ్మ ఆదర్శ పాఠశాలల పనులకు నాణ్యతతో కూడిన సామాగ్రిని ఉపయోగించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మల్కాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాలల్లోని పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనుల పురోగతిని పరిశీలించి నాణ్యతతో కూడిన సామాగ్రిని ఉపయోగించాలని సూచించారు. మాదాపూర్ పాఠశాలను సందర్శించిన సమయంలో ప్రధానోపాధ్యాయుడు అందుబాటులో లేకపోవడంతో అసహనం వ్యక్తం చేశారు. మండలంలోని అన్ని పాఠశాలలో మరమత్తు పనులను పూర్తిగా డస్ట్ ఉపయోగించరాదని



ఇసుకను ఉపయోగించాలని ఆదేశించారు. మండల పరిధిలోని ఏకరూప దుస్తులు కుట్టే కేంద్రాన్ని సందర్శించి విద్యార్థులకు సకాలంలో యూనిఫామ్ లు అందించాలని సూచించారు. అనంతరం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏఏపిసీ పనులపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో పనులను సకాలంలో పూర్తయ్యే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ ,ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జినుకల శ్యాంసుందర్, ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి, మండల విద్యాధికారి జంగిటి కృష్ణ, ఏఈ అమరేందర్ రెడ్డి, ఏపీఎం యాదగిరి, తుర్కపల్లి ఎమ్మార్సీసిబ్బంది ,సీఆర్పీలు పాల్గొన్నారు

# బడి బాటను విజయవంతం చేయాలి

**ఎంఈఓ సైదా నాయక్**

చింతలపాలెం మే 31 (ప్రజా జ్యోతి) :- బడి ఈడు పిల్లలను పాఠశాలలో చేర్పించే లక్ష్యంగా బడిబాట కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఎంఈఓ సైదా నాయక్ అన్నారు. చింతలపాలెం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎంపీడీవో పవన్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశం లో బడి బాటలో భాగంగా మండలం లో రోజువారీ చేపట్టనున్న కార్యక్రమాలపై ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాలను వివరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ సైదా నాయక్ మాట్లాడుతూ జూన్ 3 నుంచి 19వ తేదీ వరకు బడిబాట కార్యక్రమం ద్వారా చదువుకోని పిల్లలను గుర్తించి, వారిని సమీపంలోని అంగన్వాడి, స్కూళ్ల లో చేర్పించడం, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు పెంచడం, ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల పై అవగాహన కల్పించడం బడిబాట ఉద్దేశమని అన్నారు. అనంతరం మండల పరిధిలో అనుసరించాల్సిన కార్యాచరణ రూపొందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మార్వో సురేందర్ రెడ్డి, ఎస్సై సైదిరెడ్డి, డి ఆర్ పి ఉపేందర్, అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.





## స్కూళ్లలో మౌలిక సౌకర్యాలు సత్వరమే పూర్తి చేయాలి

**విద్యార్థుల దుస్తులను పరిశీలిస్తున్న ఎం ఏ కృష్ణన్**



ఆలేరు, మే 31, (ప్రజాజ్యోతి): విద్యార్థులు చదువుకుంటున్న పాఠశాలలో ప్రభుత్వం మౌలిక వసతులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టిందని, పనులను సత్వరమే పూర్తి చేయాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎంఏ కృష్ణన్ అన్నారు. శుక్రవారం ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి ఆధ్వర్యంలో గ్రామంలోని మహిళా శక్తి కుట్టు కేంద్రాలను పరిశీలించారు. మహిళలకు కుట్టు పనుల నిమిత్తం ప్రభుత్వం అందజేసిన దుస్తులను పరిశీలించారు. పాఠశాలలో పునరుద్ధరణ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్కూలు తెరిచే నాటికి స్కూళ్లలో మౌలిక సౌకర్యాలను మెరుగుపరిచేందుకు నిధులు మంజూరు చేసిందని, విద్యార్థులకు అన్ని వసతులను ఏర్పాటు చేసేందుకు యుద్ధ ప్రాతిపదికన విద్యాలయాలలో విద్యుత్, శానిటేషన్, స్కూల్ గదులు, మంచినీరు అందజేయడంతో పాటు వారికి అవసరమైన పుస్తకాలు, మధ్యాహ్న భోజనం అందించేందుకు కృషి చేస్తుందని, ప్రభుత్వం స్కూల్ లకు విద్యార్థులను రప్పించేందుకు ఈనెల 3 నుండి బడిబాట కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. విద్యార్థులను ఆకర్షించడం ద్వారా స్కూళ్లకు పూర్వవైభం తెచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా మహిళలకు విద్యార్థుల ఏకరూపదస్తులపై అవగాహన, సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం మీనా, డీపీఎం శ్రీనివాస్, సీసీ సరస్వతి, కుట్టుపని మహిళలు పావని, రమ, సంతోష, విజయ, రేణుకా తదితరులు ఉన్నారు.

## మందుల జ్యోతి కుటుంబానికి ఆర్థిక సహాయం



నార్కట్ పల్లి మే 31 (ప్రజా జ్యోతి) నల్గొండ జిల్లా నార్కట్పల్లి మండల పరిధిలోని చెరువుగట్టు గ్రామానికి చెందిన మందుల రాములు సతీమణి జ్యోతి గత కొద్ది కాలంగా అనారోగ్య సమస్యతో బాధపడుతూ మరణించగా ఆ గ్రామ( తాజా) మాజీ సర్పంచ్ తనవంతుగా 21 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమలో ఎవరికి ఆపద వచ్చినా అన్ని విధాలుగా అండగా ఉండాలని ఆయన తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

**అడిషనల్ కలెక్టర్ ప్రియాంక**



మోతె మే 31(( ప్రజా జ్యోతి ): ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రియాంక అన్నారు. శుక్రవారం మండల కేంద్రం తో పాటు తుమ్మల పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి శ్రీ శక్తి భవన్ లో ఏర్పాటు చేసిన మన ఊరు మన బడి సమీక్ష సమావేశం లో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బడి బాటను విజయ వంతం చేయాలని కోరారు జూన్ 3 నుంచి 19 వరకు ప్రతి రోజూ ఉదయం ఎనిమిది గంటల నుంచి 11గంటల వరకు ప్రతి గ్రామం లో బడి ఈడు పిల్లలను బడిలో చేర్చాలని ప్రవేట్ విద్యాసంస్థల కు వెళ్ళే పిల్లలను తిరిగి ప్రభుత్వ పాఠశాలలకు చేర్చే విధంగా కృషి చేయాలని కోరారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలల ను ప్రవేట్ కు ధీటుగా తీర్చి దిద్దాలని అధికారులను ఆదేశించారు. మండలం లోని మోతె తుమ్మల పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లను మోడల్ పాఠశాలలు గా ఆదర్శ వంతగా చేయాలని అందుకు కావాల్సిన నిధులు ప్రభుత్వం కేటాయించడం జరిగిందనీ మిగతా గ్రామాలలో సుమారు 24 పాఠశాలలకు విద్యుత్ సౌకర్యం మరుగు దొడ్లు నిర్మాణం పాఠశాల అభివృద్ధికి లక్ష చొప్పున నిధులు మంజూరు చేయడం జరిగిందని చెప్పారు. అంగన్వాడీ పిల్లలను నేరుగా ప్రాథమిక పాఠశాలలో చేర్చుకొని ప్రభుత్వ బడులలో విద్య నైపుణ్యతను పెంపొందించాలని విద్యా శాఖ అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమం లో జిల్లా విద్యాధికారి అశోక్,డిఈయన్ రమేష్,యంపిడిఓ హరిసింగ్, యంఈఓ గోపాల్ రావు, జెఈపి లింగయ్య, అర్ఐ అజయ్,ఎపి యం వెంకయ్య, ఆయా గ్రామాల కార్యదర్శి లు రేణుక కల్పన కవిత సింధు సొంద్ సురేష్ సంఘ బంధం అధ్యక్షులు రమణ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించాలి

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఎంపీడీఓకి వినతి పత్రం అందజేత**



కొండ మల్లేపల్లి, మే 31, ప్రజా జ్యోతి: తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కొండ మల్లేపల్లి మండల ఎంపీడీఓ కి ఉపాధిహామీ కూలీల సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ మాట్లాడుతూ పెరుగుతున్న ధరలను దృష్టిలో పెట్టుకొని ఉపాధి కూలీలకు రోజుకి 600 రూపాయలు వేతనం చెల్లించాలని, మరియు ఉపాధి హామీ పథకంలో కుటుంబానికి సంవత్సరానికి 200 రోజులు పని దినాలు కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్లను ఇతర ఉపాధి సిబ్బందిని పర్మనెంట్ చేయాలని అన్నారు. రద్దు చేసిన సమ్మర్ అలవెన్స్ ఇవ్వాలి, పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు అయిన టెంటు, మెడికల్ కిట్టు, మంచినీళ్లు ఏర్పాటు చేయాలని, పని ప్రదేశంలో వడదెబ్బకు గాని ఇతర కారణాలతో కానీ చనిపోతే 25 లక్షల నష్ట పరిహారం ఇచ్చి ఆదుకోవాలి అని డిమాండ్ చేశారు. మరియు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఉపాధి హామీ పథకాన్నికి ప్రతి సంవత్సరం బడ్జెట్లో నిధులను తగ్గించుకుంటూ వచ్చి పేదల కుటుంబ పోషణ కోసం ఉపయోగకరంగా ఉన్నటు వంటి ఈ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయాలని కుట్ర చేస్తుంది అని అందుకే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరిగే కూలి భూమి పోరాటాలో ప్రజలందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వస్కుల యాదయ్య, బాల నారాయణ, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఐఎన్‌టియుసి మండల ప్రధాన కార్యదర్శిగా సుర్వి రాజు

సంస్థాన్ నారాయణపురం, మే 31, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండలం ఐ ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శిగా చిమిరియాల గ్రామానికి చెందిన సుర్వి రాజు నియామకమయ్యారు. మండల కేంద్రంలో శుక్రవారం ఐఎన్టీయూసీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షుడు కరంతోత్ ప్రజ్ఞానాయక్ సుర్వి రాజుకు నియామక పత్రం అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కార్మికులకు న్యాయం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్మికుల కోసం ఎనలేని సేవలు చేసిందన్నారు. త్వరలో వెలువడనున్న పార్లమెంట్ ఎన్నికల ఫలితాల్లో భువనగిరి నుంచి చామల కిరణ్ కుమార్ రెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న విజయం సాధిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ చెమిరియాల గ్రామ అధ్యక్షుడు దవుల నగేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏపూరి సతీష్, జిల్లా ఉపాధ్యక్షుడు మందుగుల బాలకృష్ణ, కొర్ర నాను, గుత్తా రవీందర్ రెడ్డి, మునగాల రమణారెడ్డి, జక్కల యాదయ్య, జక్క నాగభూషణం, రాచకొండ రమేష్, గుజ్జ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



# వానకాలం పంటకు విత్తనాల నిలువలు సరిపడా ఉన్నాయి

**గత ఏడాది కంటే ఈ ఏడాది విత్తన నిల్వలు ఎక్కువ ఉన్నాయి**
**రైతులు ఆందోళన చెందొద్దు**
**నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు**
**నల్గొండ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన**



నల్లగొండ మే 31(ప్రజాజ్యోతి): బ్యూరో : నల్గొండ జిల్లాలో ఈ వానాకాలం పంటకు సంబంధించి విత్తన నిలువలు సరిపడా ఉన్నాయని, రైతులు ఆందోళన చెందొద్దని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన అన్నారు. శుక్రవారం ఆమె నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యలయం లోని సమావేశ మందిరంలో వ్యవసాయ అధికారులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. జిల్లాలోని అన్ని మండలాలలో సరిపడా విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, ఎటువంటి కొరత లేదని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. జిల్లాలో లైసెన్స్ ఉన్న డీలర్ల వద్ద మాత్రమే ప్యాకేజీ లో ఉన్న విత్తనాలు కొనుగోలు చేయాలని, ఒకవేళ లూజ్ విత్తనాలు అమ్ముతున్నట్లు దృష్టికి వస్తే అధికారులకు తెలియజేయాలని కోరారు. ఇందుకోసం హెల్ప్ లైన్ నెంబర్ ని ఏర్పాటు చేశామని ఎక్కడైనా నకిలీ విత్తనాలు అమ్ముతున్నట్లు తెలిస్తే హెల్ప్ లైన్ నెంబర్. 7288800023 కి ఫోన్ చేసి తెలపాలని కోరారు. నకిలీ విత్తనాలను అరికట్టడానికి, నకిలీ విత్తనాలు అమ్మే వాళ్లపై ఉక్కు పాదం మోపడానికి క్షేత్రస్థాయిలో పోలీసులు, వ్యవసాయ శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులతో కూడిన టీం లను ఏర్పాటు చేశామని తెలిపారు. ఆథరైజ్డ్ డీలర్ల వద్ద కాకుండా బయట విత్తనాలు కొని రైతులు మోసపోవద్దని కోరారు. ఒకవేళ ఏ డీలర్ అయినా రైతులను తప్పుదోవ పట్టించిన, లూజు విత్తనాలు అమ్మిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే తమ టీమ్స్ ద్వారా మిర్యాలగూడ, శాలిగౌరారం మండలాల్లో నకిలీ విత్తనాలు అమ్ముతున్న వారిపై పిడి యాక్ట్ నమోదు చేసి విత్తనాలను సీజ్ చేశామని తెలిపారు. గత ఏడాది కంటే ఈ ఏడాది ఎక్కువ విత్తన నిల్వలు ఉన్నాయన్నారు. జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అన్ని మండలాలలో 941 అవుట్లెట్లు ఏర్పాటు చేయడం జరిగిందని, విత్తనాలు అవసరమైన రైతులు ఈ ఔట్లెట్ల ద్వారా మాత్రమే కొనాలని తెలిపారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో జీలుగా విత్తనాలను 30 కిలోలు1116/- రూపాయలకు, పిల్లి పెసర 40 కిలోలు 1084 /- రూపాయలు,పత్తి విత్తనాలు 475 గ్రాములు 864/- రూపాయల చొప్పున అమ్ముతున్నట్లు ఆమె తెలిపారు. ఈ మీడియా సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పూర్ణచంద్రరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్, సమాచార శాఖ సహాయ సంచాలకులు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనాలనే రైతులు కొనుగోలు చేయాలి

**విలేకరులతో మాట్లాడుతున్న ఆదర్శ రైతులు.**



ఆలేరు, మే 31, (ప్రజాజ్యోతి): రానున్న వర్షాకాలంలో రైతులు విత్తనాల కొనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై, సాగు సన్నద్ధత పై అవగాహన కార్యక్రమం శుక్రవారం ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో విత్తనాల కొనుగోలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదర్శ రైతులు మాట్లాడుతూ రైతులు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు విత్తనాల ప్యాకెట్ పై వివరాలను తప్పకుండా చూడాలని, కొనుగోలు అనంతరం బిల్లు తీసుకోవాలని, విత్తనాల ప్యాకెట్లను, బిల్లు రసీదులను పంట ను కాలం పూర్తయ్యే వరకు జాగ్రత్తగా భద్రపరచుకోవాలని సూచించారు. గ్రామాలలో అనధికార వ్యక్తులు ఎవరైనా విత్తనాలు అమ్మితే వాటిని తీసుకోరాదని, వారి వివరాలను వెంటనే వ్యవసాయ శాఖ వారికి, పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. వర్షాకాలం సాగు సన్నద్ధతలో భాగంగా పంటలకు సంబంధించి పలు సూచనలు చేశారు. ముఖ్యంగా పంటల అవశేషాలను పొలంలో కాల్చకుండా వాటిని పొలంలోనే కలిసి పోయేలా దున్నాలని, దీనితో నేల సారం పెరుగుతుందని తెలిపారు. వరి పంట వేసే రైతులు తప్పనిసరిగా పచ్చి రొట్టె ఎరువులు, జిలుగ, పెసర పంటలను సాగు చేసుకోవాలని, పంట వేసే ముందు వీటిని పొలంలో కలియ దున్నుకోవాలని అన్నారు. విత్తనాలను నీళ్లలో నాటేటప్పుడు తేమ ఉండాలని, ప్రేమ ఉన్నప్పుడు మాత్రమే వాటి పెరుగుదల సాధ్యమని వరి సాగుకు అనువైన రకాలు, పత్తి పంట విత్తనాలను 60 మిల్లీమీటర్ల వర్షపాతం పడిన తర్వాతనే ఎత్తుకోవాలని, పత్తి పంటలో అంతర పంటగా కందిని సాగు చేసుకోవాలని, ఊరిలో పచ్చి రొట్టె ఎరువు, జిలుగు కు ప్రత్యాయంగా తప్పు జాతి వంట అయిన పెసర పంటను సాగు చేసుకోవాలని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు రాజయ్య, శ్రీను, వెంకటేశ్వర్లు, అంజయ్య, ఉప్పలయ్య, సత్యనారాయణ, శ్రీశైలం, నరేష్ గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రమోషన్లు బదిలీలు చేపట్టాలి

**టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి**



నడిగూడెం ,మే 31, ప్రజా జ్యోతి: రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు పి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కరివిరాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ జీవశాస్త్రం ఉపాధ్యాయుడిగా పని చేస్తూ ఉద్యోగ విరమణ చేసిన చిత్తలూరి వేంకటేశ్వరరావుకు వారి స్వగృహం అమీనాబాధలో ఏర్పాటు చేసిన పదవి విరమణ వీడ్కోలు సన్మాన కార్యక్రమంలో తెలంగాణా రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు పి.శ్రీనివాస రెడ్డి, జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు, నడిగూడెం మండల అధ్యక్షుడు మోతిలాల్ నాయక్ లు పూలమాల వేసి శాలువాతో ఘనంగా సన్మానించి

మేమోంటొ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైనదని ఉపాధ్యాయు వృత్తికి సమాజంలో ఎంతో గౌరవం ఉందని అలాంటి వృత్తిలో నీతి నిజాయితీగా పనిచేసిన చిత్తలూరి వెంకటేశ్వరరావు ఎంతో మందికి ఆదర్శంగా నిలిచిన వ్యక్తిని అని ఆయన సేవలను కొనియాడారు. సన్మాన కార్యక్రమంలో నడిగూడెం యూటియఫ్ మండల ఉపాద్యాక్షుడు పట్ల శ్రీధర్ , మండల ఆడిట్ కమిటీ కన్వీనర్ మల్లెపల్లి శేఖర్,రామాపురం ప్రధానోపాధ్యాయులు రామదాసు,సీనియర్ సభ్యులు ముదిగొండ శ్రీను,పవన్ కూమార్, గోపి,కుటుంబ సభ్యులు, బంధువులు, శ్రేయోభిలాషులు, గ్రామస్తులు తదితరులు పాల్గొని ఘనంగా సన్మానించారు.



## సమాజ అభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పది

**పదవి విరమణ చేసిన ఉపాధ్యాయుడు జార్జి రెడ్డి**

కొండ మల్లేపల్లి మే 31 ప్రజాజ్యోతి: కొండమల్లేపల్లి మండలంలోని మండల ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాడిగా పనిచేస్తున్న జార్జిరెడ్డి శుక్రవారం రోజున పదవీ విరమణ చేశారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిలుగా కొండ మల్లేపల్లి మండల జడ్పిటిసి పసునూరి సరస్వతమ్మ వారి తనయుడు యుగేందర్ రెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు జార్జి రెడ్డి ని శాలువాతో సత్కరించి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. వారు మాట్లాడుతూ ఎంతో మంది విద్యార్థులను ఒక ఉన్నత స్థాయికి తీసుకువచ్చేందుకు అహర్నిశలు కృషి చేసి పదవి విరమణ పొందడం సంతోషదగ్గ విషయమని వారు అన్నారు.

## కండక్టర్‌గా రామనాథం సేవలు అభినందనీయం

**కోదాడ ఆర్టీసీ డిపోలో ఘనంగా కండక్టర్‌గా రామనాథం ఉద్యోగ విరమణ అభినందన సభ**

కోదాడ టౌన్ మే 31 ( ప్రజాజ్యోతి): కండక్టర్ గా రామనాథం సేవలు అభినందనీయమని కోదాడ ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం కోదాడ ఆర్టీసీ డిపో కార్యాలయంలో కండక్టర్ గా విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ పొందిన రామనాథం ఉద్యోగ విరమణ అభినందన సన్మాన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గత 35 సంవత్సరాలుగా ఆర్టీసీ సంస్థలో పనిచేస్తూ సంస్థ అభివృద్ధిలో భాగస్వామ్యమైన రామనాథం శేష జీవితం సుఖ సంతోషాలతో గడపాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు ఈ సందర్భంగా తోటి కండక్టర్లు డ్రైవర్లు బంధువులు మిత్రులు పూలమాలలు శాలువాలతో రామనాదం నుఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిఐ నాగ శ్రీ,డ్రైవర్ లు కండక్టర్ లు రామనాథం బంధువులు బచ్చలకూరి సామ్యేల్ , సీతయ్య, జయరాజ్, బి.వేంకటేశ్వర్లు, ఏబీఎన్ గాంధీ,బచ్చలకూరి చంద్రశేఖర్ , బచ్చలకూరి నాగార్జున్ జిల్లాపల్లి బ్రహ్మం, జిల్లపల్లి



నాగేశ్వరరావు, డీలర్ శ్రీను పిడమర్తి బాబు, జిల్లాపల్లి మాధవరావు, శీను తదితరులు పాల్గొన్నారు.

## చెరువుల నుండి మట్టి తొలగించిన వ్యక్తిపై కేసు నమోదు

రాజాపేట మే 31 (ప్రజా జ్యోతి)రాజాపేట మండలం నమిల గ్రామ పరిధిలోని ఊర చెరువు నుండి అక్రమంగా మట్టిని తొలగించిన వ్యక్తిపై కేసు నమోదుకు సిఫారసు చేసినట్లు ఐబీఏఈ విజయ్ తెలిపారు. శుక్రవారం నమిల చెరువు విస్తీర్ణం, ముంపు ప్రాంతాన్ని ఆయన సర్వే చేశారు. అంతకుముందు రోజు మట్టి తరలింపు ఫిర్యాదు రావడంతో ఈ విషయంపై విచారణ జరిపి సమీప రైతు మట్టి తరలించినట్లు నిర్ధారణ జరగడంతో కేసు నమోదుకు ప్రతిపాదనలు పంపినట్లు చెప్పారు.





## డీసీసీ కార్యదర్శి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎంపీ అభ్యర్థి చామల కిరణ్

భువనగిరి,మే 31 (ప్రజాజ్యోతి): కాంగ్రెస్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ మజహర్ వాళ్ళ తండ్రి ఖైసర్ పటేల్ అనారోగ్యం తో గత రెండు రోజుల క్రితం చనిపోవడం జరిగింది.పట్టణం లోని పహాడి నగర్ లో ఉన్న వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపి,వారిని పరామర్శించి మనో ధైర్యం కల్పించిన భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతు,వారి తండ్రి ఆత్మకు శాంతి కలగాలని స్వర్గం లో మంచి స్థానం కలగాలని అల్లాహ్ ను కోరుకోవడం జరిగిందని అన్నారు.ఆయన వెంట భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఆలేరులో విత్తనాలు,ఎరువుల దుకాణాలను ఆకస్మిక తనిఖీలు చేసిన వ్యవసాయ శాఖ అధికారులు

**ఎరువులు విత్తనాల దుకాణాల్లో తనిఖీలు చేస్తున్న అధికారులు.**



ఆలేరు, మే 3, (ప్రజాజ్యోతి):ఆలేరు మండలం లోని శ్రీ లక్ష్మీ నరసింహ, మన గ్రోమోర్, బజ్జూరి విశ్వనాథం పెర్టిలైజర్ దుకాణాల్లో శుక్రవారం జిల్లా విత్తన తనిఖీ బృందం సభ్యులు యాదగిరిగుట్ట ఏ డి ఏ పద్మావతి, ఏవో లు దుర్గేశ్వరి, పద్మ, పోలీసు అధికారులు ఏఎస్సై జాఫర్, పిసి నిరంజన్ లు ఆలేరు ఏవో దీప్తి తో కలిసి దుకాణాల్లో ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ తనిఖీల్లో దుకాణాల్లో విత్తనాల స్టాక్ రిజిస్టర్లు,విత్తన ప్యాకెట్ల పై వివరాలు పరిశీలించారు. నాణ్యమైన విత్తనాలు రైతులకు అందేలా చూడాలని ఆదేశించారు. ఎమ్మార్పీ ధరలకే విత్తనాలు అమ్మాలని, ఎక్కువ ధరకు అమ్మితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విత్తనాలు కొన్న బిల్లు రశీదు ను పంటకాలం అయిపోయేదాక భద్రపర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ శివకుమార్, ఎరువుల దుకాణాల నిర్వాహకులు రాజేశ్వర్, రవి, అజయ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



# జూన్ 9 న నిర్వహించనున్న గ్రూపు-1 ప్రిలిమినరీ పరీక్షకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలి

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర**



నల్లగొండ మే 31(ప్రజాజ్యోతి): జూన్ 9 న ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించనున్న గ్రూప్ –1 ప్రిలిమినరీ పరీక్షలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని నల్గొండ జిల్లా స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ టి.పూర్ణ చంద్ర ఆదేశించారు. గ్రూప్ –1 ప్రిలిమినరీ పరీక్షల నిర్వహణ విషయమై శుక్రవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన కో– ఆర్డినేషన్ కమిటీ సమావేశంలో మాట్లాడుతూ గ్రూప్ –1 ప్రిలిమినరీ పరీక్ష జూన్ 9 వ తేదీన ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరుగుతుందని, ఇందుకుగాను నల్గొండ జిల్లాలో మొత్తం 47 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లా నుండి 16899 మంది అభ్యర్థులు గ్రూప్–1 ప్రిలిమినరీ పరీక్షలను రాయనున్నట్లు ఆయన వెల్లడించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పరీక్షలు రాసే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. పరీక్ష కేంద్రాలలో ఏర్పాట్ల విషయమై ఇదివరకే సంబంధిత అధికారులు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి అవసరమైన అన్ని ఏర్పాట్లను నిర్ధారించుకున్నట్లు వెల్లడించారు. పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు గా సంబంధిత కళాశాలల, విద్యాసంస్థల ప్రిన్సిపాళ్లను నియమించామని, పరీక్ష నిర్వహించే అన్ని కేంద్రాలకు కలిపి తొమ్మిది రూట్లు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన వెల్లడించారు రెవెన్యూ శాఖ ద్వారా పరీక్షలు నిర్వహించే రోజున అన్ని పరీక్ష కేంద్రాల పరిధిలో 144 వ సెక్షన్ విధించాలని, అభ్యర్థులు ఉదయం 10 గంటల లోపే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని, 10 తర్వాత వస్తే పరీక్ష కేంద్రంలోకి అనుమతించడం జరగదని స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రాలయూ 3 కిలో మీటర్ల పరిధిలో జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని, ఆర్డీవో, తహసిల్దారులు పరీక్ష కేంద్రాలను తనిఖీచేయాలని, పోలీస్ ల ద్వారా అవసరమైన గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని, 47 పరీక్ష కేంద్రాలలో బందోబస్తు తోపాటు, పరీక్ష కేంద్రాల్లోకి అభ్యర్థులు వెళ్లే ముందు తనిఖీచేయడం, అలాగే తనిఖీకి మహిళా పోలీసులను సైతం నియమించాలని తెలిపారు. పరీక్ష కేంద్రంలోకి ఎలాంటి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతించబడవని, పరీక్ష కేంద్రం చీఫ్ సుపెరినటిండెంట్ కు మాత్రమే మొబైల్ ఫోన్ అనుమతి ఉంటుందని తెలిపారు. అనుమతించిన వారు తప్ప పరీక్ష కేంద్రాలలో ఇతరులు ఎవరు వెళ్లడానికి వీలులేదని, ప్రతిరూటుకి తప్పనిసరిగా భద్రత ఏర్పాటు చేయాలని, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ద్వారా అన్ని కేంద్రాల వద్ద అత్యవసర వైద్య సేవలు అందించే విధంగా ఏర్పాటు చేయాలని, మున్సిపాలిటీ ద్వారా పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఆర్టీసీ అవసరమైనన్ని బస్సులను నడపాలని, అంతేకాక అభ్యర్థుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఫ్రీక్వెన్సీ పెంచాలని చెప్పారు. ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా ఆరోజు పరీక్ష కేంద్రాలలో విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ అధికారులను, గ్రూప్ వన్ పరీక్షల కోసం కేటాయించిన సిబ్బంది అందరూ సకాలంలో వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. అభ్యర్థులు హాల్ టికెట్లను జూన్ 1 మధ్యాహ్నం రెండు గంటల నుండి http://www.tspsc.gov.in ద్వారా డౌన్లోడ్ చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. పరీక్ష కేంద్రంలోకి అభ్యర్థులు క్యాలిక్యులేటర్లు , పేజర్లు ,సెల్ ఫోన్లు, టాబ్లెట్స్, పెన్ డ్రైవ్ లు, బ్లూటూత్ డివైస్లు, వాచ్ లు, మ్యాథమెటికల్ టేబుల్స్, లాక్ బుక్కులు, లాగ్ టేబుల్స్, వాలెట్లు, హ్యాండ్ బ్యాగ్ లు, ఫోచస్, రైటింగ్ ప్యాడ్, నోట్ చార్ట్స్, లూజ్ సీట్లు, అలాగే బంగారు ఆభరణాలు, ఇతర గాడ్జట్లు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు, రికార్డింగ్ వస్తువులు అనుమతించడం జరిగిందని తెలిపారు. బూట్ల వంటివి కాకుండా అభ్యర్థులు చెప్పులు మాత్రమే వేసుకోవాలని తెలిపారు. పరీక్ష పూర్తయ్యేంతవరకు అభ్యర్థులు పరీక్ష కేంద్రం వదిలి వెళ్ళకూడదని, పరీక్ష కేంద్రం వదిలి వెళ్ళే ముందు తప్పనిసరిగా ఓఎంఆర్ ఆన్సర్ సీట్లను అప్పగించి వెళ్ళాలని తెలిపారు. పరీక్ష కేంద్రంలో ఉదయం 9:30 గంటల నుండి అభ్యర్థుల బయోమెట్రిక్ ప్రారంభమవుతుందని, అందువల్ల తప్పనిసరిగా బయోమెట్రిక్ ఇవ్వాలని, అలాగే ఎగ్జామినేషన్ తర్వాత తిరిగి వెళ్లే ముందు కూడా తప్పనిసరిగా బయోమెట్రిక్ వేయాల్సి ఉంటుందని అన్నారు. బయోమెట్రిక్ వేయని, ఓఎంఆర్ ఆన్సర్ సీటును అప్పగించిన అభ్యర్థుల ఓఎంఆర్ ల ఆన్సర్ మూల్యాంకనం చేయడం జరగదని అన్నారు. అలాగే పరీక్ష రాసే అభ్యర్థులు మెహేంది ధరించవద్దని, అలాగే తాత్కాలిక టాటూస్, అభ్యంతరకరమైన మెటీరియల్ ను ధరించడం వంటివి చేయకూడదని అన్నారు. ప్రతి అర్ధగంటకు ఒకసారి అభ్యర్థుల సౌకర్యార్థం బెల్ ను మోగించడం జరుగుతుందని, అవసరమైతే ఇన్విజిలేటర్ ద్వారా సైతం అభ్యర్థులు సమయాన్ని తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. అభ్యర్థులు ఒకరోజు ముందుగానే వారు పరీక్షరాసే కేంద్రాన్ని సందర్శించాలని దానివల్ల వారికి సులభంగా ఉంటుందని తెలిపారు. హాల్ టికెట్లు పై సూచనలు అన్నిటిని ప్రతి అభ్యర్థి తప్పకుండా చదువుకోవాలని ఆయన కోరారు. అదనపు ఎస్ పి రాములు నాయక్,ఆర్ డి ఓ రవి,డి ఎస్ పి శివ రామ్ రెడ్డి,డి ఈ ఓ భిక్షపతి,ఇతర అధికారులు,తదితరులు హాజరయ్యారు.

# భీమనపల్లిలో రోడ్డుపైనే మురుగు నీరు

**డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలి**

**సిపిఎం డిమాండ్**



భూదాన్ పోచంపల్లి, మే 31 (ప్రజాజ్యోతి): మండల పరిధిలోని భీమనపల్లి గ్రామంలో రోడ్డుపైనే మురికి నీరు చేరడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కోట రామచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం రోజున సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో భీమనపల్లి నుండి కనుముక్కుల గ్రామానికి వెళ్లే దారిలో గ్రామానికి సంబంధించిన ముర్కు నీరును రోడ్డుమీదికి వదలడంతో రోడ్డు మొత్తం ప్రమాదంగా మారి దుర్వాసన వస్తుందని డ్రైనేజీ నిర్మాణం చేపట్టి ప్రయాణకులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చూడాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సందర్శించి రోడ్డుమీద నిరసన తెలుపడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మురికి నీరు రోడ్డు మీది రావడం వల్ల రోడ్డు మీదకు ఇరువైపులా మురికి నీరు రావడంతో పాకురు వచ్చి ప్రయాణికులు ప్రమాదానికి గురి అయ్యే అవకాశాలు ఉన్నాయని రోడ్డు మొత్తం దెబ్బతినే అవకాశం ఉందని అక్కడి నుండి వెళ్లాలంటే విపరీతమైన దుర్వాసన వస్తుందని వెంటనే సంబంధిత అధికారులు స్పందించి మురికి నీరును రోడ్డు మీదకు రాకుండా ఏర్పాట్లు చేసి సమస్యను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. డ్రైనేజీ సమస్యను పరిష్కరించకుంటే ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు ప్రసాదం విష్ణు మంచాల మధు మండల కమిటీ సభ్యులు కలుకూరి బిక్షపతి నెల కంటి జంగయ్య నాయకులు బూరుగు బిక్షపతి పురుషోత్తం రెడ్డి జంగారెడ్డి మల్లేష్ పాండురంగారెడ్డి బిక్షపతి జనార్ధన్ రెడ్డి జంగారెడ్డి నరసింహ కుంభం జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో అంతర్గత ఫిర్యాదుల కమిటీ అధ్యక్షురాలుగా టి.కళ్యాణి



మిర్యాలగూడ,మే 31,(ప్రజాజ్యోతి) : రాష్ట్రమున్సిపల్ పరిపాలన కమీషనర్ అండ్ డైరెక్టర్ డి . దివ్య ఆదేశాలమేరకు మున్సిపల్ కార్యాలయంలో మహిళల వేధింపుల నివారణకు అంతర్గత ఫిర్యాదుల కమిటీని ఏర్పాటు చేశామని స్థానిక మున్సిపల్ కమిషనర్ ఎండి.యూసుఫ్ తెలిపారు. శుక్రవారం కమిటీకి నియామక పత్రాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 29న ఈ మేరకు సిఎండిఏ జారి చేసిన ఉత్తర్వు ప్రకారం కార్యాలయంలో పని చేస్తున్న సీనియర్ మహిళా ఉద్యోగిని, రెవెన్యూ ఆఫీసర్ టి.కళ్యాణి అధ్యక్షతన, సామాజిక కార్యకలాపాల్లో అనుభవమున్న ఇద్దరు వార్డు ఆఫీసర్లు వై.రాధా, పి.సరిత మహిళలను,మహిళల కోసం పని చేసే ప్రభుత్వయేతర స్వచ్ఛంధ సంస్థల నుండి పులి పద్మావతిని కమిటీలో నియమించామని పేర్కొన్నారు. ఈ మేరకు మిర్యాలగూడ మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన కమిటీ పనిచేసే కార్యాలయంలోనే మహిళా ఉద్యోగులపై లైంగిక,ఇతర వేధింపులకు పాల్పడిన వారిపై ఫిర్యాదుల నమోదు చేసి యాక్ట్ 2013 ప్రకారం పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అకౌంటెంట్ డి. కళ్యాణి ఉన్నారు.

# ఆవిర్భావ వేడుకల్లో కుల సంఘాలను, ప్రజా సంఘాలను గుర్తించాలి

**జూకంటి**



రాజపేట మే 31 (ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన కుల సంఘాలను, ప్రజా సంఘాలను గుర్తించి గౌరవించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ శుక్రవారం రాజపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యమ సమయంలో ప్రతి గ్రామంలో, పట్టణాల్లో కుల సంఘాలు, ప్రజాసంఘాలు, జాయింట్ ఆక్షన్ కమిటీలుగా ఏర్పడి కులవృత్తులను కూడా భాగస్వామ్యం చేసి రాష్ట్ర సాధన ఆవశ్యకతను ఇప్పి చెప్పడంలో ప్రధాన భూమిక వహించిన నేపథ్యంలో ఆయా సంఘాల ప్రతినిధులను గౌరవించి ఆ వర్గాల ప్రజల ఆత్మగౌరవాన్ని పెంచడానికి ప్రభుత్వం కృషి చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# ఉపాధ్యాయ కార్యక్రమాలకు నిరుపయోగంగా విద్యాధికారి భవనం

అనంతగిరి మే31 (ప్రజాజ్యోతి): మండల కేంద్రంలో విద్యాధికారి భవనాన్ని నిర్మించి ఏళ్ళు గడుస్తున్న పాఠశాల కార్యక్రమాల నిర్వహణకు ఉపయోగం లేకుండా పోయింది. ఈ భవనం నేటికీ అందుబాటులో రాలేదు జిల్లా విద్యాధికారి ఆదేశాల మేరకు మండల వ్యాప్తంగా బడిబాట కార్యక్రమం ప్రారంభించేందుకు మండల విద్యాధికారి ఇక్కడ నుండే ఆదేశాలు జారీ చేయాలి ఈ మేరకు జూన్ ఒకటవ తేదీ నుండి కార్యాచరణ అమలుకు ఉపాధ్యాయులంతా సన్నద్ధ కావాల్సి ఉంది. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం విద్యాధికారులు ఉపాధ్యాయులు అందరి భాగ్యస్వామ్యంతో సర్కారు బడుల్లో విద్యార్థి సంఖ్యను పెంచేందుకు కృషి చేయాలి. సర్కారు బడుల్లో ఉచిత పాఠ్య పుస్తకాలు రాత పుస్తకాలు రెండు జతల దుస్తులు మధ్యాహ్న భోజనం లాంటి పథకాలు అందించాలంటే ఈ భవనం నేటికీ అందుబాటులోకి రాలేదు.గత ప్రజా ప్రతినిధులు ప్రారంభించిన విధి నిర్మాణాలకు నోచుకోలేదని మండల ప్రజలు ఆరోపించారు. కొత్త ప్రభుత్వం కొలువు తీరడంతో గతంలో మాదిరిగా కాకుండా నేటికైనా విద్యాధికారి విధులను కొనసాగించాలని కోరుతున్నారు. కొత్తగా మండలం ఏర్పడ్డ నాటి నుండి ప్రభుత్వ పాఠశాలల విద్యాధికారులు కోదాడ , నడిగూడెం విద్యాధికారులకు బాధ్యతలు అప్పగించడంతో కార్యకలాపాలు నిర్వర్తిస్తున్నారు. పూర్తిస్థాయిలో కార్యకలాపాలు కొనసాగించేందుకు విద్యాధికారితోపాటు కార్యాలయానికి పని కల్పించాలి. ఉపాధ్యాయులు పలు అంశాలపై చర్చించుకునేందుకు ఈ కార్యాలయాన్ని ఉపయోగించు కోకపోవడం బాధాకరమైన విషయమని అంటున్నారు. మండలంలో పలు కార్యాలయాల కొరత ఉన్నప్పటికీ నిర్మాణం చేసుకున్న కార్యాలయని నిరుపయోగంగా ఉంచుకోవడం కంటే మరో ప్రభుత్వ కార్యాలయానికి వెసులుబాటు కల్పిస్తే మండల అభివృద్ధికి దోహదం చేసినట్లు అవుతుందని మండల ప్రజలు వాపోతున్నారు.




# కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డికి ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు



అడ్డ గూడూరు మే 31 ప్రజా జ్యోతి న్యూస్ ః మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి జన్మదినం సందర్భంగా బంజారాహిల్స్ లోని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి ఘజమాలతో సత్కరించి ఘనంగా ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన అడ్డగూగూరు మండల యూత్ కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమంలో కప్పల రాజేష్, గూడేపు నాగరాజు, మారిశెట్టి మల్లేష్, బైరెడ్డి సందీప్ రెడ్డి, ఎండి షకీల్, ఆలకుంట్ల బాలకృష్ణ, పనుమటి చంటి, కప్పల శ్రీకాంత్, నిమ్మల మహేష్, నజీర్, రత్నాకర్, ఎలేందర్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# బడి బాట,అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమాలపై సమీక్ష





మునగాల మే 31 (ప్రజా జ్యోతి): మునగాల మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పి డి డి ఆర్ డి ఓ మధుసూదన రాజు సూర్యాపేట ఆధ్వర్యంలో బడి బాట కార్యక్రమం మరియు అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం ల పైన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో అమ్మ అదర్శ పాఠశాల లో పనులు త్వరగా పూర్తి చేయాలని మరియు ప్రభుత్వ పాఠశాల లో ఎక్కువ మొత్తం లో విద్యార్థులను జాయిన్ చేయించాలని, ప్రభుత్వం ఉచితంగా సప్లై చేస్తున్న డ్రెస్, బుక్స్, నోట్ బుక్స్ ఇతర సౌకర్యాలు మరియు ఉన్నత చదువులు చదువు కున్న టీచర్లు ఉంటారని తద్వారా విద్యార్థులు చదువు, జ్ఞానం పెరుగుతుంది అనే విషయం తెలుపాలి. ఇట్టి కార్యక్రమానికి శిరీష, ఉప ముఖ్య కార్య నిర్వహణాధికారి జి.ప్ర.ప సూర్యాపేట, మండల తహశీల్దార్ వి .ఆంజనేయులు , మండల పంచాయతీ అధికారి ఎన్.భూపాల్ రెడ్డి, పర్యవేక్షకులు డి.విజయ లక్ష్మి , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులురాజు, ఏ ఈ సత్య నారాయణ, శ్రీనివాస్ లు, ఏ పి ఎం నగేష్ అందరూ హెడ్ మాస్టర్లు , అందరూ పంచాయతీ కార్యదర్శులు, మహిళా సంఘం లీడర్లు, డి జి ఎస్ సిబ్బంది పాల్గొనడం జరిగినది.

# ఉద్యమకారుల హామీని కాంగ్రెస్ నిలబెట్టుకోవాలి

**ఉద్యమ నాయకులు చింతల రామకృష్ణ**



భూదాన్ పోచంపల్లి, మే 31 (ప్రజాజ్యోతి) :జూన్ 2వ తేదీన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ ఉద్యమకారులకు ఇస్తామన్న 250 గజాల ఇంటి స్థలాన్ని ఇచ్చి మాట నిలుపుకోవాలని ఉద్యమ నాయకులు చింతల రామకృష్ణ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కలను సాకారం చేయడంలో ఉద్యమకారుల పాత్ర వెలకట్టలేనిదాని అన్నారు. తెలంగాణ సిద్ధించి పది వసంతాలు పురస్కరించుకునే శుభ సందర్భంగా ఉద్యమకారులకు ప్రభుత్వం తగిన గుర్తింపు ఇవ్వాలని కోరారు.



# పదవీవిరమణ పొందిన ఏ.యస్.ఐ, ఏ.ఆర్ హెడ్ కానిస్టేబుల్‌కు ఘనంగా సన్మానం

నల్లగొండ మే 31(ప్రజాజ్యోతి): జిల్లా పోలీసు కార్యాలయంలోని స్పెషల్ బ్రాంచ్ విభాగంలో ఏ.యస్.ఐగా పనిచేస్తున్న సురేందర్ రెడ్డి మరియు అర్మడ్ రిజర్వ్ విభాగంలో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న బాద్య నాయక్ గార్లు నేడు పదవి విరమణ పొందుతున్న సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా యస్.పి చందన దీప్తి ఘనంగా సత్కరించి వారు పోలీసు శాఖకు అందించిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గౌరవమైన పోలీస్ శాఖ లో చేరి సుదీర్ఘ కాలం సేవలందిస్తూ పదవి విరమణ పొందడం చాలా అదృష్టం అని అన్నారు.మీ యొక్క సేవలు అనుభవాలు పోలీస్ శాఖ కు చాలా అవసరం ఉంటాయని అన్నారు. ప్రతి ఉద్యోగికి పదవి విరమణ అనేది సహజం అని పదవి విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో సుఖంగా ఉండాలని అన్నారు. అనంతరం వారికీ అందవలసిన ఆర్థిక సదుపాయాలను అందజేసినారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, యస్.బి డిఎస్పీ రమేష్, ఏ.ఓ శ్రీనివాస్, సుపరిడెంట్ సబిత సి.ఐ రాఘవ రావు,ఆర్. ఐలు సూరప్ప నాయుడు, సంతోష్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు జయరాజు, సోమయ్య, సిబ్బంది మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# రాజపేటలో మూతపడ్డ మూడు హాస్టల్లు

రాజాపేట, మే 31 (ప్రజా జ్యోతి) రాజపేట మండలంలో మూడు హాస్టల్లు ఉండగా గతంలోనే అవి మూతపడ్డాయి. విద్యార్థుల సంఖ్య లేనందున ఈ పరిస్థితి నెలకొంది. పది సంవత్సరాల నుండి హాస్టల్లో మూతపడి ఉండడంతో అధ్వాంనంగా తయారయ్యాయి. పశువుల కొట్టాలుగాను, తాగుబోతులకు, అడ్డాగాను, ఆకతాయిలా కేంద్రంగా కొనసాగుతున్నాయి. పారుపల్లిలో ముందుబాటను ఏకంగా ఓ రైతు దున్నేసి పంటను పండించు కుంటున్నాడు. హాస్టల్ గదిలలో పశువులను కట్టేసి పాకగా మార్చుకున్నాడు. మరికొందరు పోకిరీలు మద్యం సేవించేందుకు పేకాట ఆడుకునేందుకు స్థావరంగా ఏర్పాటు చేసుకున్నారు. రాజపేటలో హాస్టల్ మూతపడి ఉండడంతో శిథిలావస్థకు చేరుకొని ఇబ్బందికరంగా మారింది. రఘునాథపురం హాస్టల్ పరిస్థితి కూడా అదే విధంగా ఉంది. కేవలం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల కొనసాగుతుండగా అందులో 620 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. మూతపడ్డ మూడు రాష్ట్రాలను వినియోగంలోకి తెచ్చేందుకు కృషి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# నూతన చట్టాలపైన అవగాహన పరిజ్ఞానం పెంచుకోవాలి

**జూలై 1 నుండి అమలయ్యే నూతన చట్టాల గురించి పోలీస్ అధికారులకు సిబ్బందికి శిక్షణా కార్యక్రమం**
**జిల్లా ఎస్పి చందనా దీప్తి**




నల్లగొండ మే 31(ప్రజాజ్యోతి): జిల్లా పోలీసు కార్యాలయంలో నూతన చట్టాల పైన అధికారులకి, సిబ్బందికి నాలుగు రోజుల పాటు ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ చేసిన జూలై 1 నుండి దేశవ్యాప్తంగా అమలయ్యే నూతన చట్టాల గురించి కానిస్టేబుల్ నుండి ఉన్నత అధికారుల వరకు విడతలవారీగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, నూతన చట్టాలపై పోలీసు సిబ్బంది సంపూర్ణ అవగాహన పెంచుకోవాలని అన్నారు. దేశంలో నేర న్యాయ వ్యవస్థను పూర్తిగా మార్చేందుకు తీసుకోనున్న చర్యలలో భాగంగాబీ కొత్తగా రూపొందించిన మూడు చట్టాలు – భారతీయ న్యాయ సంహిత ( బి ఎన్ ఎస్ ), భారతీయ నాగరిక్ సురక్ష సంహిత ( బి ఎన్ ఎస్ ఎస్ ), భారతీయ సాక్ష్య అధినియం ( బి ఎస్ ఏ ) ఈ మూడు చట్టాలు రానున్న జూలై 1, 2024 నుండి అమలులోకి రానున్నాయి. ఈ నేపథ్యంలో పలు కేసుల దర్యాప్తు, విచారణలో పాటించాల్సిన నూతన విధానాలపై సిబ్బందికి పూర్తి పరిజ్ఞానం ఉండాలన్నారు. ప్రతి పోలీసు అధికారికి, సిబ్బందికి నూతన చట్టాలపై అవగాహన ఉంటేనే రానున్న రోజుల్లో బాధితుల నుంచి వచ్చే ఫిర్యాదులను ఎలా స్వీకరించాలి, ఏఏ సెక్షన్ల కింద కేసు నమోదు చేయాలి, స్టేషన్ బెయిల్ కు ఎవరు అర్హులు, చార్జీషీట్ ఎలా తయారు చేయాలి, నిందితులకు శిక్షలు ఖరారు చేయ డంలో దర్యాప్తు ప్రక్రియలో అధికారులు ఎలా వ్యవహరించాలి తదితర అంశాలపై కొత్త చట్టంలో మార్పులు చేర్పులు చేశారు అన్నారు. భారత న్యాయ వ్యవస్థ ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నదనీ, అవసరాన్ని బట్టి ప్రజా భద్రత కోసం ఎన్నో చట్టాల రూపకల్పన జరిగిందన్నారు. ఇప్పుడు అమలులోకి రానున్న నూతన చట్టాలు భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినియం వంటి అంశాలతో శాంతిభద్రతల పరిరక్షణలో మైలురాయిగా నిలుస్తోందన్నారు. నూతన చట్టాల ద్వారా కేసుల దర్యాప్తు, విధానాలు, విచారణ పద్ధతుల్లో మార్పు వస్తుందని, ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించేందుకు వీలు దొరుకుతుందన్నారు. ప్రతి ఒక్కరూ నూతన అంశాలను నేర్చుకోవాలని సూచించారు. నూతన సెక్షన్ల ప్రకారం మాత్రమే వివిధ రకాల కేసులను నమోదు చేయా లని చేయాల్సి ఉంటుందని సూచించారు.




ఈ మూడు కొత్త చట్టాలు నేరస్థులకు శిక్ష వేయడం పాటు బాధితులకు న్యాయం అందించడం పైన ఎక్కువ దృష్టి పెడతాయి. సత్వర న్యాయం అందించడం, న్యాయవ్యవస్థ మరియు న్యాయస్థాన నిర్వహణ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం ద్వారా 'అందరికీ న్యాయం అందించడం' పై దృష్టి సారించనున్నాయి అన్నారు. ఈ నూతన చట్టాల ( ఎన్సీఎల్) పైన తెలంగాణ పోలీస్ అకాడమీలో అధికారులు శిక్షణ పొందడం జరిగిందని వీరు జిల్లాలో ఉన్న ప్రతి ఒక్క అధికారులకు, సిబ్బందికి విడతల వారీగా చట్టాల పైన అవగాహన శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ సి ఎల్ నోడల్ ఆఫీసర్ అడిషనల్ ఎస్పి రాములు నాయక్, ఎస్బి డియస్పి రమేష్, డిసియర్బీ డియస్పి సైదా సిఐలు, యస్. ఐలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబానికి సాయం

భూదాన్ పోచంపల్లి, మే 31(ప్రజాజ్యోతి): మండలంలోని ఇంద్రియాల గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ మాజి మండల సీపీఐ కార్యదర్శి బీమాగోని నర్సి%శీ%హా అమ్మ బీమాగోని నరసమ్మ మరణించారు. మాజి సర్పంచ్ బండి కృష్ణ మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయులు ఆర్ధిక సహాయము అందచేశారు. అలాగే సుర్వీ బాలారాజ్ గౌడ్ గంగాపురం మల్లేష్ గౌడ్ , బండి గణేశ్వర్ , బండి మల్లేష్ గౌడ్ , పెద్దిరెడ్డి యాదగిరి , గరిసె జంగయ్య , మొగిలిపాక పోచయ్య, గుగోలోత్ దేవ. గుగులోతు మహిపాల్ నాయక్ , బర్మావత్ బీకునా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గుండ్లపాడు ముస్తఫా ఖాదర్ వలీషా దర్గా ఉరుసు,గంధం మహోత్సవం



పాలక వీడు, మే 31(ప్రజా జ్యోతి ): సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం గుండ్లపాడు గ్రామం ముస్తఫా ఖాదర్ వలీషా దర్గా ఉరుసు గురువారం నాడు గుసుల్ ఉత్సవంతో ప్రారంబించారు, ది 31-05- 2024 శుక్రవారం నాడు గంధం మహోత్సవం ఎంపీపీ భూక్యా గోపాల్ నాయక్, జెడ్పీటీసీ బుజ్జీమోతిలాల్ నాయక్ లు భారీ ఊరేగింపుతో , అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించి దర్గాలో సమర్పించారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ సభ్యులు సయ్యద్ ఉస్మాన్ పాషా,సయ్యద్ ముస్తపా, ముజావర్ సయ్యద్ హుస్సేన్,వారి కుటుంబ సభ్యులు, నాయకులు బెల్లంకొండ నరసింహరావు, బుడిగే సైదులు,కోటేశ్వర రావు,పవన్,తదితరులు పాల్గొన్నారు.

## విత్తన దుకాణాలను పరిశీలించిన ప్రత్యేక అధికారి శిరీష

మునగాల మే 31 (ప్రజాజ్యోతి): మునగాల మండల కేంద్రంలోని విత్తన దుకాణాలను మండల ప్రత్యేక అధికారి డిప్యూటీ సీఈవో శిరీష ఆకస్మిక తనిఖీ చేశారు. దుకాణ యజమానులతో మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచి ఎంఆర్పి ధరకే అమ్మాలని ,రైతులకు కొనుగోలు రసీదులు ఇవ్వాలని ఆమె అన్నారు.అనంతరం స్టాక్ రిజిస్టర్లు ,బిల్ బుక్స్ మరియు రైతు కొనుగోలు రిజిస్టర్లను పరిశీలించారు. అలాగే విత్తనాలు నాణ్యత సమాచారాన్ని రైతులకు ఎప్పటికప్పుడు తెలియజేయాలని దుకాణ యజమానులకు తెలియజేశారు. పత్తి విత్తనాలు, వరి విత్తనాలు కృత్రిమ కొరత రాకుండా చూడాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మునగాల మండల వ్యవసాయ అధికారి మరియు మునగాల మండల తాసిల్దార్ పాల్గొన్నారు.



# దేవరకొండలో ఫర్టిలైజర్ షాపులపై ఏకదాటిగా దాడులు

**నకిలీ విత్తనాలపై పంజా విసిరిన వ్యవసాయ అధికారులు...**
**నకిలీ పత్తి విత్తనాలమ్మితే పీడీ యాక్ట్ అమలు...**
**ఏడిఏ శ్రీలక్ష్మి...**



దేవరకొండ మే 31 (ప్రజా జ్యోతి ) దేవరకొండ పట్టణంలో ఉన్న ఫర్టిలైజర్ షాపులపై ఏకధాటిగా విస్తృత తనిఖీలు వ్యవసాయ అధికారులు నిర్వహించారు. ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం నకిలీ పత్తి విత్తనాలపై కఠిన నిర్ణయాలు తీసుకోవాలని సూచించడంతో అధికారులు అప్రమత్తమై విస్తృత తనిఖీలు నిర్వహించారు. పట్టణంలోని ధనలక్ష్మిఎంటర్ప్రైజెస్, పార్థు ట్రేడర్స్, డిండి రోడ్ లోని లలిత ఎంటర్ప్రైజెస్ శ్రీ ఆంజనేయ ట్రేడర్స్ వివిధ షాపుల్లో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ప్రతి ఫర్టిలైజర్ షాప్ లో ఉండవలసిన కంపెనీకి సంబంధించిన ఇన్వాయిస్లు స్టాక్ రికార్డ్స్,సేల్ రికార్డ్స్ బిల్ బుక్స్ ఎంఆర్పి రేటుకు సంబంధించిన ఫ్లెక్సీలు అన్నిటినీ క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతి విత్తన ప్యాకెట్ ను ఎంఆర్పి ధరకే విక్రయించాలని సూచించారు. ఏ కంపెనీ అయినా సరే ఎమ్మార్పీ ధర కే విక్రయించాలని లేనియెడల కఠిన చర్యలు తీసుకుంటూ పిడి యాక్ట్ అమలు చేస్తామని హెచ్చరించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నకిలీ పత్తి విత్తనాలు అమ్మకూడదని లూస్ ప్యాకెట్లు,సంచులలో, బస్త లలో అమ్మితే వ్యవసాయ అధికారులకు తెలుపాలని సూచించారు.కొన్ని ప్రాంతాల్లో స్వయంగా కలెక్టర్ లే రంగంలో దిగడం ఇదే మొదటిసారి అని డీలర్లు తెలిపారు. ఈ దాడులలో కొన్ని మండలాల వ్యవసాయ అధికారులు స్పెషల్ స్కాట్స్ మరియు ఏవోలు ఏడీలు జేడీఏలు ఒక టీం గా ఏర్పడి విస్తృత తనిఖీలు నిర్వహించారు...

# బడిబాట కార్యక్రమంపై అధికారులు నిర్లక్ష్యం వహించవద్దు

**ఎంపీడీవో సయ్యద్ ఇమామ్**



నడిగూడెం, మే 31 ,ప్రజా జ్యోతి: మండలంలో చేపట్టే బడిబాట,అమ్మ ఆదర్శ పాఠశాలల కార్యక్రమాలపై అధికారులు ఎవరూ నిర్లక్ష్యం వహించరాదని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సయ్యద్ ఇమామ్ అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో బడిబాట,అమ్మ ఆదర్శ పాఠశాలలకు సంబంధించిన కార్యక్రమాలపై అధికారులతో సమావేశం నిర్వహించారు.ప్రతి గ్రామంలో బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించేందుకు అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల వివరాలు పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ ఆఫీసర్ దుర్గా ప్రసాద్ మండల నోడల్ అధికారి రామారావు మండల పంచాయతీ ఏఈ రంగారావు జడ్.పి.హెచ్.ఎస్ నడిగూడెం కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు శోభన్ బాబు ఏపీఓ రామలక్ష్మి,అమ్మ ఆదర్శ పాఠశాలల చైర్మన్లుపాఠశాలల ప్రధానోపాధ్యాయులు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ గోవర్ధన్, గురుస్వామి రామారావు తదితరులు పాల్గొన్నారు....

# డెక్కన్ సిమెంట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో భూగర్భ జలాల పరిరక్షణకై చెరువు పూడికతీత

పాలక వీడు, మే 31(ప్రజా జ్యోతి ): సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం జాన్ పహాడ్ గ్రామంలో ది 31-05- 2023 శుక్రవారం నాడు డెక్కన్ సిమెంట్స్ లిమిటెడ్ పరిశ్రమ వారి యాజమాన్యం ఆధ్వర్యంలో సంస్థ వైస్ ప్రెసిడెంట్ ఎన్ శ్రీనివాసరాజు చెరువు పూడికతీత కార్యక్రమం ప్రారంభించారు.ఇట్టి కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మనిషి మనుగడ కోసం నీటి లభ్యత అనేది అత్యవసరమైన వనరు అయినందువల్ల విలువైన భూగర్భ జలాలను పెంపొందించుకోవడానికి మనం నిరంతరం కృషి చేయాలని వాటిలో భాగంగా వర్షాకాల ప్రారంభానికి ముందు మనమంతా మనకు సమీపంగా ఉన్న చెరువుల పూడిక తీతకు ముందుగా ప్రాముఖ్యత ఇవ్వాలని తద్వారా భూగర్భ జలాల స్థాయి మెరుగుపడి వ్యవసాయం, దైనం దిన కార్యక్రమాలకు ఆటంకం ఏర్పడదని, బలవంతమైన



దిగు బడులను పొందటానికి రైతులందరూ సమిష్టిగా కలిసి చెరువు పూడిక ద్వారా లభించిన సారవంతమైన చెరువు మట్టిని తీసుకెళ్లి పురుగుమందులతో నిర్వీర్యం అవుతున్న తమ పొలాలలో చెరువు మట్టిని పోసుకొని సుభిక్షం చేసుకోవాలని అవగాహన కల్పించారు, ఈసందర్భంగా జానపాడు గ్రామ రైతు కాటూరి శేషగిరి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం డెక్కన్ సిమెంట్స్ లిమిటెడ్ వారు జెసిబిలు ఏర్పాటు చేసి రైతుల కోసం, ప్రజలందరికీ ఉపయోగపడే విధంగా చెరువు పూడికతీత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలుపుతూ స్వచ్ఛందంగా తమ ట్రాక్టర్లతో కలిసి వచ్చిన రైతులందరితో కలిసి తమ హర్షాన్ని వ్యక్తం చేసి డెక్కన్ సిమెంట్ సంస్థ వైస్ ప్రెసిడెంట్ ఎం శ్రీనివాస్ రాజు, సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్ ఎస్ నాగమల్లేశ్వరరావు కి కృతజ్ఞతలు తెలిపారు.

# పొగాకు ఉత్పత్తులను బహిష్కరించాలి

ఆలేరు, మే 31, (ప్రజాజ్యోతి): ప్రతి ఒక్కరూ పొగాకు ఉత్పత్తులను స్వచ్ఛందంగా బహిష్కరించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వై అప్పారావు పిలుపునిచ్చారు. శుక్రవారం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని ఆలేరు పట్టణంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇచ్చిన నినాదం పొగాకు పరిశ్రమ జోక్యం నుండి పిల్లలను రచించడం అనే కార్యక్రమంలో భాగంగా బస్టాండు లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొగాకు వాడడం వలన ఆరోగ్యంతో పాటు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు వాటిల్లే ప్రమాదం ఉందని అన్నారు. పొగాకు ఉత్పత్తులను వాడే వారితోపాటు పక్కనున్న వారికి హాని చేస్తుందని అన్నారు. యువత స్మోకింగ్ చేయడం ఫ్యాషన్ గా మారిందని దీనిని కట్టడి చేయవలసిన బాధ్యత కుటుంబ సభ్యులదే అని అన్నారు. పొగాకు ఉత్పత్తులను అతిగా వాడడం వలన మతిస్థిమితం కోల్పోయే ప్రమాదం




ఉందని, హార్ట్ ఎటాక్, బ్రెయిన్ స్ట్రోక్ అవకాశాలు ఉన్నాయని, అంతేకాక కాళ్లు చేతులు పడిపోవడం మతిమరుపు రావడం జరుగుతుందని అన్నారు. సిగరెట్లు, లైట్ సిగరెట్లు, చుట్టలు, బీడీలలో నికోటిన్ తక్కువ శాతం ఉందని వాటి వాడడంతో ప్రమాదం తక్కువ అని భావిస్తున్నారని, కానీ ఇది వాస్తవం కాదని ఫ్యాషన్ పేరుతో




యువత ఎంజాయ్ చేస్తూ వ్యాధులను కొనితెచ్చుకుంటున్నారని తెలిపారు. హెూటల్, బార్స్, మద్యం షాపుల వద్ద బహిరంగ ధూమపానం చేస్తే ఆ షాపు యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, యువత గట్టి నిర్ణయం తీసుకుంటే వారికి మేలు కలుగుతుందని, పొగాకు ఉత్పత్తులపై ప్రభుత్వం ప్రసార మాధ్యమాల ద్వారా పొగాకు ఉత్పత్తుల ద్వారా జరిగే అనర్థాల గురించి వివరంగా తెలియజేస్తుందని అన్నారు. పొగాకు ఉత్పత్తుల ద్వారా జరిగే అనార్థాల గురించి, ఇంటిలో పెద్దవారు వాటిని వాడటం ద్వారా పిల్లలకు జరిగే ప్రమాదాల గురించి కూడా ప్రసార మాధ్యమాలలో తెలియజేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఆలేరు, షారాజ్ పేట పి.హెచ్.సి ఆధ్వర్యంలో ఆలేరు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం డాక్టర్ ఎల్ యశోద, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ సుమన్ కళ్యాణ్, డాక్టర్ వంశీకృష్ణ, డెమో మధుసూదన్ రెడ్డి, డాక్టర్ నవీన్, సిహెచ్ఓలు రజియా, నగేష్, హెచ్ ఈ లు సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, రాంబాబు, నరసింహ పాల్గొన్నారు.

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా విశిష్ట సేవలు అందించిన డాక్టర్ కొండలరావు

### జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన

నల్లగొండ మే 31(ప్రజాజ్యోతి): జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా విశిష్ట సేవలు అందించి అందరి మన్నలను పొందిన డాక్టర్ కొండలరావు అభినందనీయులని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన అన్నారు. నల్గొండ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా సేవలందించి శుక్రవారం పదవి విరమణ పొందిన సందర్భంగా స్థానిక ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన డాక్టర్ కొండలరావు పదవి విరమణ సన్మాన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై డాక్టర్ కొండలరావును శాలువా, పుష్ప గుచ్ఛం, జ్ఞాపికలతో సన్మానించారు.



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డాక్టర్ కొండలరావు సేవలు మరువలేనివని అన్నారు. ఉద్యోగ పదవీ విరమణ అనంతరం కొండలరావు దంపతులు సంతోషంగా జీవితం గడపాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లా అధికారులు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది హాజరై పదవి విరమణ పొందిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కొండలరావు ను శాలువాలు, పూలమాలలు, బొకేలతో ఘనంగా సన్మానించారు.

## ఆంజనేయ స్వామి పుట్టినరోజు సందర్భంగా స్వామివారి ఊరేగింపు

మునగాల మే 31 (ప్రజా జ్యోతి): మునగాల మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర హనుమాన్ దేవాలయంలో ఆంజనేయస్వామి పుట్టినరోజు వేడుకను ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఆలయ చైర్మన్ తూముల వీరస్వామి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వారి పుట్టినరోజు కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం సాయంత్రం గ్రామంలోని పురవీధులలో స్వామివారి విగ్రహాన్ని ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించామని, స్వామి వారి పుట్టినరోజు అయిన శనివారం రోజున ఉదయం 5 గంటల నుండి ప్రత్యేక పూజ కార్యక్రమాలు మొదలవుతాయని, స్వామివారి హనుమాన్ చాలీసా 108 సార్లు పారాయణం చేయడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆలయ చైర్మన్ తూముల వీరస్వామి కోరారు. ఈ ఊరేగింపు కార్యక్రమంలో మాలధారణ చేసిన స్వాములతో పాటు గ్రామంలోని పెద్దలు, భక్తులు పాల్గొన్నారు






## కామినేని దంత వైద్యశాల ఆధ్వర్యంలో ధూమపానంపై ర్యాలీ

నాగారం మే 31 ప్రజా జ్యోతి: మండల పరిధిలోని వర్ధమనుకోట గ్రామంలో నల్గొండ జిల్లా నార్కట్పల్లి కామినేని దళిత వైద్యశాల వారు శుక్రవారం పబ్లిక్ హెల్త్ డెంటల్ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత దంత వైద్య శిబిరం , గ్రామంలో ర్యాలీ నిర్వహించి, అనంతరం వారు మాట్లాడుతూ ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవ సందర్భంగా గ్రామంలో ధూమపానం వల్ల పొగాకు వల్ల కలుగు దుష్ప్రయోజనాలను నాటకం ప్రదర్శన ద్వారా గ్రామస్తుల కు వివరించి, పొగాకు వల్ల కలిగి నష్టాలను తెలియపరచామన్నారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ రాధిక నిత్య కృష్ణ, గణేష్, చంద్రశేఖర్ పంచాయతీ కార్యదర్శి జలగం అంబేద్కర్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మోతె మండల కేంద్రంలో జల బిందెలతో ఊరేగింపు

మోతె మే 31( ప్రజా జ్యోతి ): శుక్రవారం మోతె మండల కేంద్రం లోని గౌడ కులస్తులు ఆరాధ్య దైవం శ్రీ కంతమహేశ్వర స్వామి, సూరమంభ దేవి కళ్యాణ మహెూత్సవం సంధర్భంగా మండల కేంద్రం లోని గౌడ కులస్తులు అంత జల బిందెలతో ఊరేగింపు గా మహిళలు హారతి లు పట్టుకొని పాల కాయలు,పసుపు, కుంకుమలు స్వామి కి సమర్పించడానికి చిన్న పెద్దలు డిజె మోతలతో,కోలాటం పాటలు, బ్యాండు,బాజాలు భజంత్రీలు అంగరంగ వైభవంగా కళ్యాణ మహెూత్సవం కోసం ప్రతి ఒక్కరూ మాలధారణ చేసి మొదటి రోజు ఘనంగా పూజలు చేశారు. ఈ కార్యక్రమం లో గౌడ కులస్తులు అయిత బోయిన వెంకన్న, నకిరేకంటి మల్లయ్య, బొడ్డు నర్సయ్య, సాలయ్య,రామ చంద్రయ్య, అప్పల లక్ష్మయ్య,రాములు, అయిత బోయిన నాగేష్, బొడ్డు హరి కృష్ణ,కారింగుల మాల్సూర్, కాశయ్య కనకయ్య, రమేష్,బొడ్డు సందీప్, ఇటికాల ఆంజనేయులు, సువర్ణ,మంగమ్మ,నాగలక్ష్మి, అనితా, అండెం భిక్షం,మల్లయ్య,సైదులు,అనంతుల శ్రీను, సైదులు, తిరుపతయ్య,వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.



# గద్దె రామారావు సేవలు గ్రామానికి చిరస్మరణీయం

అనంతగిరి మే31 ( ప్రజా జ్యోతి): వాయిల సింగారం గ్రామ మాజీ సర్పంచి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కీ.శే గద్దె రామారావు 9వ వర్ధంతి కార్యక్రమాన్ని గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా మండల ఎంపీపీ చుండూరు వెంకటేశ్వర్లు విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించి మాట్లాడారు. సర్పంచి గా ఉన్న కాలంలో గ్రామ అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని ఆయన సేవలు చిరస్మరణీయమని అన్నారు.సభ్య సమాజంలో తండ్రి పాత్ర ఎంతో గొప్పదని మాజీ సర్పంచి గద్దె రామారావు 9వ వర్ధంతి పురస్కరించుకొని అప్పటి నుండి ఇప్పటిదాకా వారిని స్మరించుకోవటం కుటుంబ సభ్యులకు గ్రామస్తులకు అదృష్టమని అన్నారు. పిల్లలకు సమాజంలో గుర్తింపు రావాలంటే తల్లిదండ్రులు ప్రోత్సాహం ఎంతో అవసరం ఉందన్నారు. తల్లిదండ్రులు చేసినటువంటి పనులు సమాజంలో ఆదర్శంగా నిలిచినాడే ఆ తండ్రి గొప్పతనని సమాజం స్మరించుకుంటుందన్నారు. భౌతికంగా మన ముందు లేకపోయినా సమాజంలో ఆయన చేసిన సేవలు ప్రజల గుండెల్లో గుర్తుండి పోతాయన్నారు. కోదాడ నుండి సింగవరం గ్రామానికి రోడ్డు, వాగు బ్రిడ్జి హరిజనులకు వెనుకబడిన వర్గాలకు



కాలనీ ఇండ్లు గ్రామానికి కరెంట్ ప్రతి ఒక్క రైతుకు పట్టాదారు పాసు పుస్తకాలు త్రిపురవరం బ్యాంకు నుండి ఋణాలు చెరువు కట్టకు రోడ్డు కలవట్లు నిర్మించి గ్రామాన్ని అభివృద్ధి చేసిన ఘనత ఆయనదే అన్నారు. గ్రామానికి కరెంటు తీసుకు వచ్చినటువంటి వ్యక్తి మహానుభావుడు గ్రామంలో రామాలయం గుడి నిర్మాణం చేయించి హై స్కూల్ నిర్మాణం లో తన పాత్రను పోషించి అందరి మనస్సులో చెరగని ముద్ర వేసుకొని ఆదర్శంగా నిలిచాడన్నారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు గద్దె రఘు,అల్లు అరుణ,పోపూరి కరుణ,గద్దె రమ, గద్దె సరళ, గద్దె రాధ, తెలుగు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు, గ్రామ మాజీ సర్పంచి వెంపటి వెంకటేశ్వరరావు, మిల్లు వెంకటయ్య,తెల్లబల్లి సొసైటీ చైర్మన్ బుర్రా వెంకటేశ్వర్లు,ముదిరాజ్ సంఘం నాయకులు గుండ్లపల్లి వెంకన్న ముదిరాజ్, కొల్లు సుబ్బారావు,నందిగామ శ్రీనివాస్, గద్దె చిన్నరామారావు, బొర్ర నవీన్ జయవరపు నరేందర్ గడ్డం వీరబాబు దాములూరు నరసింహారావు గద్దె అప్పారావు గద్దె ప్రసాదు రావు, గ్రామపంచాయతీ సిబ్బంది ఫీల్డ్ అసిస్టెంట్ మల్లయ్య గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

**జిల్లా ఉద్యానవన శాఖ అధికారి నాగయ్య**

చింతలపాలెం మే 31 (ప్రజా జ్యోతి) :- నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి నాగయ్య అన్నారు. చింతలపాలెం మండల కేంద్రంలోని రైతు వేదిక లో నకిలీ విత్తనాల పై డీలర్లు, నర్సరీ నిర్వాహకులతో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నకిలీ విత్తనాలు అమ్మకాలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని, నర్సరీ నిర్వాహకులు తప్పనిసరిగా స్టాక్ రిజిస్టర్ ని మెయింటైన్ చేయాలని. సహాయ వ్యవసాయ సంచాలకులు సంధ్యారాణి మాట్లాడుతూ డీలర్లు రైతులకు బిల్ తప్పనిసరిగా ఇవ్వాలని. విత్తన డీలర్లు విత్తనాలు పర్మిషన్ ఉన్న కంపెనీ నుంచి మాత్రమే తీసుకోవాలన్నారు. సీడ్ లైసెన్స్ కొనుగోలు దారులకు కనిపించే విధంగా పెట్టాలని, ధరల పట్టిక రైతులకు కనిపించే విధంగా ఉంచాలన్నారు. అనంతరం చింతలపాలెం ఎస్సై, అగ్రికల్చర్ ఆఫీసర్, ఏడిఏ లతో కలిసి విత్తన దుకాణాలను తనిఖీ చేసి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మేళ్లచెరువు %ద% చింతలపాలెం మండల వ్యవసాయధికారి శ్రీనివాస్ గౌడ్, మండల ఉద్యానవన శాఖ అధికారి అనిత, చింతలపాలెం ఎస్సై సైదిరెడ్డి, మేళ్లచెరువు ఎస్సై పరమేష్, వ్యవసాయ విస్తరణ అధికారులు సంధ్య, రియాజ్, మేళ్లచెరువు, చింతలపాలెం మిర్చి నర్సరీ, డీలర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కోదాడలో నకిలీ మెడికల్ కౌన్సిల్ సర్టిఫికెట్‌తో వైద్యశాల నడిపిస్తున్న వైద్యుని అరెస్ట్




కోదాడ టౌన్ మే 31 ( ప్రజా జ్యోతి): ఉక్రెయిన్ లో ఎంబీబీఎస్ పూర్తి చేసి తెలంగాణా మెడికల్ కౌన్సిల్ ఉత్తీర్ణత సాధించకుండా కోదాడలో హృదయ ప్రైవేట్ హాస్పిటల్ నడుపుతున్న డాక్టర్ వన్న యశ్వంత్ కుమారును కోదాడ పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. కోదాడ పట్టణ సీఐ రాము తెలిపిన వివరాల ప్రకారం డాక్టర్ యశ్వంత్ కోదాడలో వైద్యశాల ఏర్పాటుకు అనుమతి కోసం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి దరఖాస్తు చేశారు యశ్వంత్ కుమార్ ధ్రువపత్రాలను పరిశీలించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటాచలం ఉక్రెయిన్ లో ఎంబిబిఎస్ పూర్తి చేసిన డాక్టర్ యశ్వంత్ తెలంగాణ మెడికల్ కౌన్సిల్ పరీక్షలో ఉత్తీర్ణుడు కాకుండానే వెబ్సైట్ నుండి సర్టిఫికెట్ డౌన్లోడ్ చేసుకుని అందులో ఉన్న వైద్యుల పేర్లను ఎడిట్ చేసి తన పేరుతో సర్టిఫికెట్ తయారు చేసుకుని వైద్యశాల నిర్వహణకు దరఖాస్తు చేసుకున్నట్లు దర్యాప్తు చేసి వెల్లడించారు డాక్టర్ కోటాచలం ఫిర్యాదు మేరకు డాక్టర్ వన్న యశ్వంత్ ను అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు

## బిఆర్ అంబేద్కర్ ఎక్సలెన్సీ పురస్కారాన్ని అందుకున్న చంద్రుడు నాయక్




హాలియా,మే31(ప్రజా జ్యోతి) : బిఆర్ అంబేద్కర్ జాతీయస్థాయి ఎక్సలెన్సీ పురస్కారం 2024 కు అనుముల మండలం ప్రాథమిక పాఠశాల ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు చంద్రుడు నాయక్ ఎందుకని విషయం తెలిసిందే. శుక్రవారం హైదరాబాద్ చిక్కడపల్లిలోని శ్రీ త్యాగరాయ గ్రాన సభలో ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ డాక్టర్ ఎస్పీ భారతి సినీ హీరో డైరెక్టర్ కంటమనేని శివ జబర్దస్త్ కమెడియన్ సహతేజ్ కళానిలయం అధ్యక్ష కార్యదర్శుల చేతుల మీదుగా 2024 బిఆర్ అంబేద్కర్ ఎక్సలెన్సీ పురస్కారాన్ని అందుకున్నారు.చంద్రుడు నాయక్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు దాతల ద్వారా విశిష్ట సేవలు, గురుకుల శిక్షణ కల్పించినందుకు ప్రభుత్వ విద్యార్థులకు అందించిన సేవలను గుర్తించి ఈ అవార్డు ప్రధానం చేయడం జరిగిందని నిర్వాహకులు సురేందర్ పుష్పలత తెలిపారు.ఈ సందర్భంగా అవార్డు స్వీకరించిన చంద్రుడు నాయక్ కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు,ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు.

## ఉపాధి హామీ కూలీలకు కనీస వసతులు కరువు

**మండుటెండలో అవస్థలు పడుతున్న చోద్యం చూస్తున్న అధికారులు**



మోతె మే 31( ప్రజా జ్యోతి ): కనీస వసతులు లేక మండుటెండలో నిడవ నీడ లేకుండా త్రాగేందుకు నీరు కూడా లేకుండా ఉపాధి హామీ కూలీలకు కనీస వసతులు కరువైనావని కూలీలు ఆరోపిస్తున్నారు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో రోజువారి వేతనాన్ని కేంద్ర ప్రభుత్వం పెంచడంతో మండుటెండలను లెక్కచేయకుండా కూలీలు పనులకు వస్తున్నారు శుక్రవారం మోతె మండల పరిధిలోని గోపతండ గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పని చేసే చోట వారికి అవసరమైన వసతులు కల్పించకపోవడం కూలీలను తీవ్రంగా ఇబ్బంది పెడుతుంది.మండుటెండలో చెమటోడుస్తున్న కూలీలకు కనీస సౌకర్యాలను కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఉపాధి కూలీలు ఆరోపిస్తున్నారు.పని ప్రదేశాల్లో నీడ లేకపోవడంతో వారు రోజంతా ఎండలోనే ఉండాల్సి వస్తుంది టెంట్లు లేదా గుడారాలు ఏర్పాటు చేయాలని గతంలో ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిన ఎక్కడ అమలవడం లేదు పారలు గడ్డపారలను ప్రభుత్వం సమకూర్చకపోవడంతో కూలీలే వాటిని తెచ్చుకుంటున్నారు పని సందర్భంగా గాయపడిన అస్వస్థకు గురైన వారికి ప్రాథమిక చికిత్స అందుబాటులో లేదు గతంలో కిట్లు సమకూర్చాలని ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిన అమలు కావడం లేదు మరోవైపు కూలీలకు మంచి నీటి కొరత తీవ్రంగా ఉంది గ్రామీణ పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ఉపాధి హామీ కూలీలకు మంచినీటి వసతిని స్థానిక గ్రామపంచాయతీలు సమకూర్చేందుకు ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిన అమలు చేయడంపై దృష్టి సారించడం దీంతో కూలీలు నిత్యం వడదెబ్బకు గురవుతున్నారు ఎండ తీవ్రత దృష్ట్యా ఉపాధి హామీ పనులు జరుగుతున్న చోట మంచినీటి వసతి కల్పించాలని ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను కూలీలకు ఇవ్వాలని గుడారాలతో నీడ కల్పించాలని కలెక్టర్లు పంచాయతీ అధికారులు జిల్లా అభివృద్ధి అధికారులు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ ఆకస్మిక తనిఖీలు చేస్తున్నప్పటికీ ఎక్కడైనా కనీస వసతులు కల్పించడం లేదని ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు పూర్తిస్థాయిలో గుడారాలు మంచినీటి సౌకర్యం కల్పించాలని గ్రామాల ఉపాధి హామీ కూలీలు అధికారులను వేడుకుంటున్నారు

## గ్రామీణ ప్రాంతాలలో క్రీడాకారులను వెలికి తీయాలి

**క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి**

**క్రీడాకారులను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలి**

**వేసవి ఉచిత వాలీబాల్ శిబిరాన్ని సందర్శించిన సూర్యాపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి నామ నరసింహారావు**

కోదాడ టౌన్ మే 31 ( ప్రజా జ్యోతి): కోదాడ,మే 31:కోదాడ మండల పరిధిలోని చిమిర్యాల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులు పంది కళ్యాణ్ ఆధ్వర్యంలో ఉచిత వాలీబాల్ శిక్షణను సూర్యాపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి నామా నరసింహారావు ఎంబిఎం బ్లడ్ డోనర్స్ ట్రస్ట్ అధినేత మాతంగి సురేష్ కబడ్డీ అసోసియేషన్ సభ్యులు మాతంగి సైదులు శుక్రవారం సందర్శించినారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాకారులు వ్యాయామంతో మంచి లక్షణాల అలవర్చుకోవాలని క్రీడల ద్వారా జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని అన్నారు.చెడు వ్యసనాలకు లోను కాకుండా మంచి అలవాట్లు అలవర్చుకోవాలని పుట్టిన ఊరికి కన్న తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో సరైన క్రీడల వసతి లేక ఎంతోమంది క్రీడాకారులు మరుగున పడిపోతున్నారని వారిని వెలికి తీయడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు. ఇప్పటికే గ్రామాలలో చాలావరకు క్రీడలు అంతరించిపోయాయని ఈ క్రీడలు లేకపోవడం వలన పిల్లలు చెడు వ్యసనాలకు అలవాటు అవుతున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. వేసవిలో కూడా మంచి సమయాన్ని వెచ్చించి క్రీడాకారులను తీర్చిదిద్దడానికి తన వంతు శాయశక్తుల కృషి చేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులు పంది కళ్యాణ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజులలో క్రీడాకారులను తీర్చిదిద్దడంలో కళ్యాణ్ కీలక పాత్ర పోషించాలని అన్నారు.క్రీడాకారులు ఇలాంటి శిబిరాన్ని సద్వినియోగం చేసుకుని క్రీడలలో చదువులలో రాణించి విద్యార్థ□

